@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
గురువారం 27 ఆగస్టు 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

## ఐరాస కమిటీ ఆరోపణల్ని ఖండించిన భారత్



- రోహింగ్యా, మైనార్టీ హక్కుల నివేదికపై తీవ్ర ఆగ్రహం!
- ఐక్యరాజ్యసమితి రిపోర్టులోని ఆరోపణల్ని ఖండించిన భారత విదేశాంగ శాఖ
- అది రాజకీయ ప్రేరేపిత రిపోర్ట్ అని ఆగ్రహం
- భారత్ అన్ని వర్గాల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం
- కమిటీ ఆరోపణల్ని ఇదివరకే ఖండించిన తుషార్ మెహతా బృందం!

## రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్



- ఈ రద్దీ రూట్లలో 11 వేల కిలోమీటర్ల మేర 'ఫోర్ ట్రాక్' లైన్లు
- కేంద్రం మాస్టర్ ప్లాన్!
- దేశంలో హై-డెన్సిటీ రైల్వే నెట్‌వర్క్‌ను 4 లైన్లుగా విస్తరణ
- ప్రణాళికను సిద్ధం చేశామన్న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీ, గూడ్స్ రవాణా కు ఈ విస్తరణ కీలకమన్న మంత్రి



## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ

- మానవతాసాయం చేస్తామని హామీ
- నేపాల్‌లో మెరుపు వరదలు
- 105 మంది భారతీయులతో సహా 400 మంది మిస్సింగ్
- నేపాల్ ప్రధాని బాలేంద్ర షాకు ఫోన్ చేసిన ప్రధాని మోదీ



## రాయలసీమకు జగన్ ఏం చేశారు?

- మంత్రి నిమ్మల సూటి ప్రశ్న
- ఐదేళ్లలో రాయలసీమకు జగన్ చేసిందేమీ లేదని మంత్రి నిమ్మల విమర్శ
- గొడ్డలి పార్టీ నేతకు ప్రాజెక్టులపై అవగాహన శూన్యమని ఎద్దేవా
- శ్రీశైలం, తుంగభద్ర, గోరుకల్లు మరమ్మతులను జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు
- సీమకు ఏ ముఖ్యమంత్రీ చేయని ద్రోహం జగన్ చేశారని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం వచ్చాకే ప్రాజెక్టుల పనులు వేగవంతం అయ్యాయని వెల్లడి

**అమరావతి**

వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు చేసిందేమీ లేని జగన్, ఇప్పుడు నీటిపారుదల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రీ చేయని ద్రోహాన్ని జగన్ రాయలసీమకు చేశారని, ప్రాజెక్టులపై కనీస అవగాహన లేని వ్యక్తి గొడ్డలి పార్టీ నాయకుడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "'రప్ప రప్ప' అంటూ పొట్టేళ్లను నరికినట్లు నరుకుతామని హెచ్చరికలు చేసే జగన్ నోటి నుంచి రాయలసీమ, ఇరిగేషన్ మాటలు రావడం హాస్యాస్పదం. తన ఐదేళ్ల పాలనలో శ్రీశైలం, - మిగతా3లో

# ఇక రాష్ట్రమంతటా సంజీవని



- సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- జనవరి 1 నుంచి ఏపీలో 'సంజీవని' ప్రాజెక్టు అమలు
- కుప్పం, చిత్తూరులో విజయవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ
- ఏఐ, డిజిటల్ హెల్త్ రికార్డులకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం ఆదేశం
- ప్రజల ఆరోగ్య సమాచారానికి పూర్తి భద్రత, గోప్యత
- కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ 'సంజీవని' ప్రాజెక్టును జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుప్పం, చిత్తూరు నియోజకవర్గాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ ప్రాజెక్టు అద్భుతమైన ఫలితాలు ఇవ్వడంతో, దీనిని రాష్ట్రమంతా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు సీఎంకు - మిగతా3లో



## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ.. ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!

- ఇరాన్ కరెన్సీ రియాల్ రికార్డు స్థాయిలో పతనం
- ఒక అమెరికా డాలర్‌కు 20 లక్షల రియాల్స్‌కు చేరిన విలువ
- అమెరికా ఆంక్షలు, యుద్ధం కారణంగా తీవ్రమైన సంక్షోభం
- ఆకాశాన్నంటిన ధరలతో సామాన్యుల అవస్థలు
- జీతాలకు, ఖర్చులకు పొంతన లేక ప్రజల ఇబ్బందులు

# ఎన్నికల కోసం... పార్టీల వ్యూహాలు

- స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ ప్రధాన రాజకీయ పార్టీల వ్యూహాలు ఆసక్తిని పెంచుతున్నాయి.
- అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీ ఇప్పటికే ఎన్నికలపై దృష్టి
- సీట్ల పంపకమే ఇప్పుడు కూటమి లో ప్రధాన అంశంగా మారనుంది
- గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకున్న జనసేన, బీజేపీలు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను ఆశించడం సహజమే.
- మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోందన్న ప్రచారం జరుగుతోంది
- 2024 ఎన్నికల్లో కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన ఆ పార్టీకి స్థానిక ఎన్నికలు తమ బలాన్ని తిరిగి నిరూపించుకునే అవకాశం కావచ్చని నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ ప్రధాన రాజకీయ పార్టీల వ్యూహాలు ఆసక్తిని పెంచుతున్నాయి. అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీ ఇప్పటికే ఎన్నికలపై దృష్టి పెట్టాయి. మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్న నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లోనూ ఇదే సమన్వయాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సీట్ల పంపకమే ఇప్పుడు కూటమి లో ప్రధాన అంశంగా మారనుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకున్న జనసేన, బీజేపీలు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను ఆశించడం సహజమే. అయితే నియోజకవర్గాలు, స్థానిక పరిస్థితులు, పార్టీకి ఉన్న బలం, అభ్యర్థుల సామర్థ్యం వంటి అంశాలను పరిశీలించి టీడీపీతో కలిసి నిర్ణయం - మిగతా3లో



## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు

- అఖిలేశ్ యాదవ్ భారీ ఎన్నికల హామీ
- త్వరలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు
- పోటాపోటీగా హామీలు గుప్పిస్తున్న బీజేపీ, ఎస్పీ
- ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న అఖిలేశ్

## ఆ శాఖకు నేను సంరక్షకుడిని మాత్రమే

- ముంబైలో నారా లోకేశ్
- ముంబైలో ఫార్చ్యూన్ ఇండియా సంస్థ '40 అండర్ 40' అవార్డుల కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన నారా లోకేశ్
- ఆర్పీఎస్జీ గ్రూప్ వైస్ చైర్మన్ శాశ్వత్ గోయెంకా అడిగిన ప్రశ్నలకు లోకేశ్ జవాబులు
- కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నారా బ్రహ్మణి

**అమరావతి**

వ్యాపారమైనా, రాజకీయమైనా తాను నిర్వహించే సంస్థలకు, శాఖలకు కేవలం సంరక్షకుడిని (కస్టోడియన్) మాత్రమేనని, తనకు అప్పగించిన బాధ్యతలను మరింత మెరుగైన స్థితికి తీసుకెళ్లడమే తన లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పెట్టుబడుల ఆకర్షణలో స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ అనే మూడు సూత్రాలే తమ విజయ రహస్యాలని ఆయన వెల్లడించారు. దేశంలోని యువ వ్యాపారవేత్తలు, - మిగతా3లో



# ఐరాస కమిటీ ఆరోపణల్ని ఖండించిన భారత్

భారత్‌లోని వివిధ జాతి, మత వర్గాలపై వివక్ష, హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయంటూ ఐక్యరాజ్యసమితికి (ఐరాస) చెందిన ఓ కమిటీ చేసిన వ్యాఖ్యల్ని భారత ప్రభుత్వం ఖండించింది. ఐరాసకు చెందిన కమిటీ ఆన్ ది ఎలిమినేషన్ ఆఫ్ రేషియల్ డిస్క్రిమినేషన్ చేసిన ఆరోపణల్ని పూర్తి స్థాయిలో తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది. ఐరాస కమిటీ తన నివేదికలో భారతదేశంలోని షెడ్యూల్డ్ తెగలు , షెడ్యూల్డ్ కులాలు , రోహింగ్యా శరణార్థులు ముఖ్యంగా పౌరసత్వం లేని వ్యక్తులపై పెద్ద ఎత్తున మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతుతన్నారని ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే భారత్‌లో హేట్ స్పీచ్, హేట్ క్రైమ్‌కు (ద్వేషపూరిత నేరాలు) పాల్పడుతున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. బెంగాలీ మాట్లాడే ముస్లింలపై ఘటనలు పెరిగాయని పేర్కొంటూ, వాటికి బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరింది.

అయితే ఇక్కడ ఐరాస కమిటీ విడుదల చేసిన రిపోర్టులోని కొన్ని అంశాలపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో, తప్పుడు కోణంలో రూపొందించిన కమిటీ రిపోర్టు అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ బుధవారం రోజు మీడియాతో మాట్లాడుతూ ఖచీ జజు=ఐ ఆరోపణలకు గట్టి కౌంటర్ ఇచ్చారు. జాతి వివక్షను ఎదుర్కోవడంలో భారతదేశ నిబద్ధతలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు.'ఈ నివేదికలోని దురుద్దేశపూర్వక, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యల్ని, ఆరోపణల్ని భారత్ పూర్తిగా తిరస్కరిస్తోంది. జాతి వివక్షకు



వ్యతిరేకంగా భారత్ ఎప్పటికీ కట్టుబడి ఉంది. దానిని అణచివేసే చర్యల్లో కూడా ఎప్పటికీ వెనుకడుగు వేయదు.' అని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి సమీక్షా సమావేశంలోనే భారతదేశం తన రాజ్యాంగ రక్షణలు, బలమైన చట్టపరమైన వ్యవస్థ, విభిన్న సంస్కృతుల సమ్మేళనం, వెనుకబడిన వర్గాల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని స్పష్టంగా వివరించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు.

**కమిటీ ఆరోపణల్ని ఇదివరకే ఖండించిన తుషార్ మెహతా బృందం!**

ఇదే సమయంలో సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతా నేతృత్వంలోని భారత ఉమ్మడి మంత్రిత్వ శాఖల ప్రతినిధి బృందం ఇదివరకే ఈ ఆధారాల్లేని ఆరోపణలు, కమిటీ పరిధి దాటి చేసిన వ్యాఖ్యల్ని తిరస్కరించిందని ఆయన గుర్తుచేశారు. ఖచీ జజు=ఐ సమీక్ష ఆగస్ట్ 11, 12 తేదీల్లో జెనీవాలో జరిగింది. ఇందులో భారత్ సమర్పించిన 12వ, 21వ సంయుక్త నివేదికల్ని పరిశీలించారు. ఈ నివేదికల్ని భారత్ 2023లో జజు=ఐ కు సమర్పించింది. ఆ సమీక్షలో జాతి వివక్ష నిర్మూలనకు సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందం అమలుకు సంబంధించిన పరిపాలనా చర్యలు, అణగారిన వర్గాల్లో సాధించిన పురోగతి, పక్షపాతం ఎదుర్కొనేందుకు చేపట్టిన విధానపర చర్యలు వంటి అంశాలు చర్చించారు.

జెనీవాలోని భారత శాశ్వత మిషన్ ప్రకారం– భారత ప్రతినిధి బృందం దేశంలోని రాజ్యాంగ, చట్టపరమైన రక్షణలు, సానుకూల చర్యలు, ప్రజాస్వామ్య జవాబుదారీ తనం, న్యాయపరమైన పరిష్కారాలు, వైవిధ్యం వంటి విధానాల్ని వివరించింది. అణగారిన వర్గాల కోసం నిరంతరం కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక అభివృద్ధి చర్యల్ని కూడా భారత్ ప్రస్తావించింది. దేశంలోని ప్రతి ఒక్కరికీ సమానత్వం, గౌరవం, అవకాశాలు కల్పించే దిశగా భారత్ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోందని భారత ప్రతినిధి బృందం పేర్కొంది. ఇక త్వరలోనే ఐరాస కమిటీ నివేదికలోని పరిశీలనలపై భారత్ నిర్దిష్ట విధానం ప్రకారం అధికారికంగా, సరైన సమాధానం ఇస్తుందని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఖచీ జజు=ఐ అనేది ప్రపంచవ్యాప్తంగా అన్ని రకాల జాతి వివక్షల నిర్మూలనపై అంతర్జాతీయ కన్వెన్షన్ (×జజు=ఐ) అమలును పర్యవేక్షించే 18 మంది స్వతంత్ర నిపుణుల కమిటీ. 1960ల నాటి నుంచే భారతదేశం ఈ కన్వెన్షన్‌లో క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. అయితే జజు=ఐ ఇచ్చే సూచనలు, సిఫార్సులు కేవలం సలహాల రూపంలోనే ఉంటాయి.

# రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్

దేశంలోని 7 ప్రధాన రైల్వే మార్గాలను ఫోర్– ట్రాక్‌గా (నాలుగు లైన్లు) విస్తరిస్తున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. దాదాపు 11 వేల కిలోమీటర్ల మేర రైల్వే నెట్‌వర్క్‌ను నాలుగు లైన్లుగా విస్తరించే పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ భారీ ప్రాజెక్టుతో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని భావిస్తున్నారు. సరకు రవాణా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడం, వేగవంతం చేయడం కూడా ఈ భారతీయ రైల్వే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఉద్దేశంగా చెబుతున్నారు. ఈ 7 హై డెన్సిటీ మార్గాలు మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో కేవలం 16 శాతంగానే ఉన్నప్పటికీ, దేశవ్యాప్తంగా జరుగుతున్న మొత్తం రైల్వే ట్రాఫిక్‌లో ఈ మార్గాల వాటానే సుమారు 41 శాతంగా ఉందని అశ్విని వైష్ణవ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. దీంతో ఈ మార్గాల్లో సామర్థ్యాన్ని పెంచడం భారతీయ రైల్వేలకు అత్యంత కీలకంగా మారింది. అందుకే వీటిని ప్రాధాన్యత క్రమంలో విస్తరిస్తున్నట్లు, ఈ రద్దీ ఎక్కువగా ఉండే 7 కీలక రైలు మార్గాల అభివృద్ధిపై కేంద్రం ప్రధానంగా దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఈ రద్దీ రూట్లలో దిల్లీ– హావ్?డా, ముంబయి– దిల్లీ, హావ్?డా– చెన్నై వంటి కీలక నగరాలు ఉన్నాయి.

**7 హై డెన్సిటీ రైల్వే రూట్లు ఇవే**

దేశంలోని ప్రధాన నగరాలు, ప్రాంతాల్ని అనుసంధానించే ఈ 7 కారిడార్లలో ట్రాక్స్ విస్తరణ వేగంగా జరగనుంది. ఆ 7 ప్రధాన రూట్లు ఇవే!

దిల్లీ– హావ్‌డా
హావ్‌డా– చెన్నై
చెన్నై– ముంబయి
ముంబయి– దిల్లీ



దిల్లీ– చెన్నై
ముంబయి– హావ్‌డా
దిల్లీ– గువాహటి

ఈ మార్గాలు దేశంలోని ప్రధాన ఆర్థిక కేంద్రాలు, నగరాలు, పారిశ్రామిక ప్రాంతాల్ని అనుసంధానిస్తున్నాయి. దీంతో వీటిపై ప్రయాణికుల రైళ్లతో పాటు సరుకు రవాణా రైళ్ల ట్రాఫిక్ కూడా అధికంగా ఉంటుంది. ఇక ఈ ప్రధాన రైల్వే మార్గాల్లో అదనపు ట్రాక్స్ అందుబాటులోకి వస్తే రైళ్లను మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఉన్న ట్రాక్స్‌పై ఒత్తిడి తగ్గడంతో పాటు, ప్రయాణికులు అలాగే సరుకు రవాణా రైళ్లను మరింత సమర్థవంతంగా నడిపించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. రైలు ప్రయాణాలకు రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు, వచ్చినా ఎదుర్కొనేందుకు ఈ విస్తరణ ఉపయోగపడుతుందని రైల్వే శాఖ భావిస్తోంది. హై డెన్సిటీ మార్గాల విస్తరణ కేవలం రైళ్ల సంఖ్యను పెంచడానికి మాత్రమే కాకుండా, దేశ రవాణా వ్యవస్థలో రైలు మార్గాల సామర్థ్యాన్ని పెంచే విస్తృత ప్రణాళికలో భాగమని వైష్ణవ్ తెలిపారు. రైలు రవాణా ద్వారా రవాణా ఖర్చుల్ని తగ్గించడం, సరుకు తరలింపును వేగవంతం చేయడం, ప్రయాణికుల రద్దీని నిర్వహించడం వంటి ప్రయోజనాలు ఉంటాయని రైల్వే శాఖ కూడా పేర్కొంది.

**హై డెన్సిటీ మార్గాల్లో 'కవచ్' విస్తరణ**

ఇదిలా ఉండగా, దేశంలోని కీలక రైలు మార్గాల్లో భద్రతను పెంచేందుకు స్వదేశీ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ 'కవచ్ 4.ా.' అమలును కూడా విస్తరిస్తున్నారు. 2026, జులై 22న లోక్‌సభలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించిన వివరాల ప్రకారం– దిల్లీ–ముంబయి, దిల్లీ– హావ్?డా రైలు కారిడార్లలో కలిపి 2490 రూట్ కిలోమీటర్లకు కవచ్ 4.ా. విస్తరించింది. కవచ్ 4.ా. లో రైలు కచ్చితమైన లొకేషన్ వివరాలు తెలుస్తాయి. ఇంకా పెద్ద రైల్వే యార్డుల్లో సిగ్నల్ సమాచారాన్ని మరింత మెరుగ్గా అందించడం, ఆప్టికల్ ఫైబర్ కేబుల్ ద్వారా స్టేషన్– టు– స్టేషన్ కమ్యూనికేషన్ సులభతరం అవడం వంటి సదుపాయాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఈ వ్యవస్థను ఇప్పటికే ఉన్న ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌తో నేరుగా అనుసంధానం చేయొచ్చని వెల్లడించారు. మొత్తంగా ఇలా నాలుగు లైన్ల విస్తరణతో పాటు కవచ్ వంటి భద్రతా వ్యవస్థల అమలు ద్వారా దేశంలోని అత్యంత రద్దీ రైలు మార్గాల్ని అధిక సామర్థ్యం, మెరుగైన భద్రత, తక్కువ రవాణా ఖర్చులతో కూడిన రైల్వే నెట్‌వర్క్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది.

## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు

రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లో అధికార బీజేపీ, సమాజ్‌వాదీ పార్టీల మధ్య హామీల పోరు తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో మూడోసారి పీఠాన్ని దక్కించుకోవాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ వ్యూహాలు రచిస్తుండగా... ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలని అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు హామీలను గుప్పిస్తోంది. యోగి ఆదిత్యనాథ్ మహిళల సంక్షేమం కోసం ఇప్పటికే కీలక ప్రకటనలు చేశారు. 60 ఏళ్లు దాటిన మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, 12వ తరగతి పూర్తయిన 25 లక్షల మంది బాలికలకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందిస్తామని ప్రకటించారు. వీటితో పాటు 'రాణి లక్ష్మీబాయి పథకం' ద్వారా విద్యార్థినులకు 50 వేల ఉచిత స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు, అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తూ అఖిలేశ్ యాదవ్ 'స్త్రీ సమ్మాన్ సమృద్ధి యోజన' వేదికగా 10 భారీ హామీలతో ముందుకు వచ్చారు. పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు ఆర్థిక సాయం అందించడమే కాకుండా, రాబోయే రోజుల్లో ఈ మొత్తాన్ని పెంచుతామని మాటిచ్చారు. ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ప్రతి నెలా 2 రోజుల ప్రత్యేక సాధారణ సెలవులు, వితంతువులు, నిరుపేదలకు శాశ్వత గృహాల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. విద్యా రంగానికి సంబంధించి 12వ తరగతి బాలికలకు ఉచిత ల్యాప్‌టాప్‌లు, ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి ఫీజు మాఫీ, ప్రైవేట్ బడుల్లో సగం ఫీజు భరిస్తామని తెలిపారు. ప్రతి తహసీల్‌లో పీజీ కళాశాల, జిల్లాకో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు, మూతపడిన 26 వేల పాఠశాలలను తిరిగి తెరిపిస్తామని, మహిళలపై నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను నెలకొల్పుతామని వెల్లడించారు.

# సర్కార్ బడి బాలికల స్టార్టప్ కంపెనీ- రూ.1లక్ష పెట్టుబడితో హెయిర్ ఆయిల్ బిజినెస్

బడిలో ఉపాధ్యాయుడు ఇచ్చిన చిన్న ఛాలెంజ్, తల్లి ఇంట్లో తయారుచేసే ఆయుర్వేద కేశ తైలం (హెర్బల్ హెయిర్ ఆయిల్) ఈ రెండూ కలిసి నలుగురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులను చిన్న వయసులోనే మహిళా పారిశ్రామికావేత్తలుగా మార్చేశాయి. హరియాణా యమునానగర్ జిల్లా లహర్‌పుర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 15 నుంచి 17 సంవత్సరాల వయసున్న నలుగురు బాలికలు సియా, రేణుక, నాన్సీ, దివ్య చదువుకుంటూనే సొంతంగా వ్యాపారం ప్రారంభించారు. హర్వోల్ అనే స్టార్టప్ ప్రారంభించి ఇదే బ్రాండ్ పేరుతో హెర్బల్ హెయిర్ ఆయిల్ బిజినెస్ స్టార్ట్ చేశారు. ఇప్పుడు ఏకంగా ఆస్ట్రేలియా, ఇటలీ వంటి దేశాలకు కూడా తమ ఉత్పత్తుల్ని ఎగుమతి చేస్తున్నారు. చదువుతో పాటు రోజూ సుమా గంట సమయం తమ స్టార్టప్ కోసం కేటాయిస్తున్నారు.

**వీరి ప్రయాణం ఎలా మొదలైందంటే?**

2025 నవంబర్‌లో ఈ విద్యార్థినుల ప్రయాణం మొదలైంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనల్ని ప్రోత్సహించడానికి ఉపాధ్యాయుడు కన్వల్ జీత్ 'కుశాల్ బిజినెస్ ఛాలెంజ్' గురించి వివరించారు. అప్పుడే చిన్న పిల్లల్లో కూడా జుట్టు తెల్లబడటం వంటి సమస్యలు ఎక్కువగా ఉండటాన్ని గమనించిన విద్యార్థిని సియా– తన తల్లి రీనా దేవి ఇంట్లో తయారుచేసే మూలికా నూనె (హెర్బల్ ఆయిల్) గురించి ప్రస్తావించింది. నేచురల్ ఆయిల్‌కు మార్కెట్లో మంచి ఆదరణ ఉంటుందని భావించిన ఆ టీచర్, ఆ హోమ్ రెమెడీని బ్రాండెడ్ ప్రొడక్ట్‌గా మార్చమని ప్రోత్సహించారు. ఈ క్రమంలోనే సహజమైన హెయిర్ ఆయిల్ తయారు చేయాలనే ఆలోచనతో నలుగురు బాలికలు కలిసి ప్రొడక్ట్‌ను అభివృద్ధి చేశారు. వినియోగదారుల నుంచి కూడా మంచి స్పందన రావడంతో తర్వాత హెర్బల్ షాంపూ, హెయిర్ సీరమ్‌ను కూడా తమ ప్రొడక్ట్స్ జాబితాలో చేర్చారు. ప్రస్తుతం హెర్బల్ హెన్నాను కూడా తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

**పోటీల్లో సత్తా చాటి రూ. 1 లక్ష గెల్చుకున్నారు!**

కుశాల్ బిజినెస్ ఛాలెంజ్‌లో ఈ హర్వోల్ ఆయిల్ టీమ్– స్కూల్, బ్లాక్, జిల్లా స్థాయిల్లో మొదటి స్థానాన్ని సాధించింది. రాష్ట్ర స్థాయిలో కూడా టాప్– 10 లో నిలిచింది. ఈ క్రమంలో ఆ బాలికలకు మొత్తం రూ. 1 లక్ష ప్రైజ్‌మనీ లభించింది. రేణుక తెలిపిన వివరాల ప్రకారం– జిల్లా స్థాయిలో రూ. 25 వేలు, రాష్ట్ర స్థాయిలో రూ. 75 వేలు వచ్చాయి. ఈ మొత్తాన్ని ఎవరికి వారు ఖర్చు చేయకుండా వ్యాపారంలోనే పెట్టుబడి పెట్టారు. మొదట ఇంట్లోనే ఉత్పత్తులు తయారు చేసి ప్యాక్ చేసేవారు. అమ్మకాలు పెరగడంతో ఇప్పుడు ఒక షాప్‌ను అద్దెకు తీసుకొని అక్కడి నుంచి ప్రొడక్ట్స్ తయారీ, వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

**గ్రామాల్లో ప్రచారం– సోషల్ మీడియాలో మార్కెటింగ్**

ప్రారంభంలో ఈ బాలికలకు తమ ప్రొడక్ట్స్‌ను విక్రయించడం అంత సాఫీగా ఏం సాగలేదు. నాన్సీతో పాటు టీమ్ సభ్యులు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి హెర్బల్ ఉత్పత్తుల తయారీ విధానం, అందులో ఉపయోగించే పదార్థాల గురించి ప్రజలకు వివరించారు. తర్వాత స్థానిక చిన్న దుకాణాలను సంప్రదించి తమ ఉత్పత్తుల్ని విక్రయించడం ప్రారంభించారు. క్రమంగా కస్టమర్ల నుంచి వచ్చిన రెస్పాన్స్‌తో హర్వోల్ ఉత్పత్తులకు గుర్తింపు పెరుగుతూ వచ్చింది. బాలికలు సోషల్ మీడియాలో హర్వోల్ పేరుతో ఇన్‌స్టాగ్రామ్ పేజీని కూడా క్రియేట్ చేశారు. ఇక్కడ ప్రొడక్ట్స్ ఫొటోలు, వివరాలు, కస్టమర్ల అభిప్రాయాల్ని పంచుకోవడం ద్వారా కొత్త వినియోగదారుల్ని ఆకర్షిస్తున్నారు. హర్వోల్ ఉత్పత్తులకు విదేశాల నుంచి కూడా మంచి స్పందన లభించింది. ఒక కస్టమర్ ఈ హర్వోల్ ప్రొడక్ట్‌ను ఆస్ట్రేలియాలో ఉన్న తన బంధువులకు పంపించారు. అక్కడ కూడా ఈ హెయిర్ ఆయిల్‌కు వస్తున్న స్పందనతో బాలికలపై ప్రశంసలు కురుస్తున్నాయి. తాజాగా ఇటలీ నుంచి కూడా ఆర్డర్ వచ్చినట్లు సియా తెలిపింది. 2025 నవంబరులో తమ వ్యాపారం ప్రారంభమైనప్పటి నుంచి హర్వోల్ ద్వారా దాదాపు రూ. 1 లక్ష ఆదాయం వచ్చిందని దివ్య చెప్పింది. సోషల్ మీడియా ద్వారా వచ్చే ఆర్డర్లు కూడా క్రమంగా పెరుగుతున్నాయని పేర్కొంది. సియా తల్లి రీనా దేవి కూడా వారి సక్సెస్ గురించి మాట్లాడారు. 'నేనేదో ఇంటి అవసరాల కోసం, ఇరుగు పొరుగు వారి కోసం మాత్రమే ఈ నూనెను చేసేదాన్ని. నా కూతురు, ఆమె స్నేహితులు ఈ చిట్కాను పెద్ద బిజినెస్ ఐడియాగా మార్చి విజయం సాధించడం నాకెంతో గర్వకారణంగా ఉంది.' అని సంతోషం వ్యక్తం చేశారు.

## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ



పొరుగుదేశం నేపాల్‌లో భారీ వరదలు బీభత్సం సృష్టించాయి. టిబెట్ సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాల్లో బుధవారం ఉదయం ఒక్కసారిగా వరద ఉద్ధృతి పెరగడంతో భారీ నష్టం సంభవించింది. నదీ పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలు నీట మునిగాయి. కీలక మౌలిక వసతులు దెబ్బతిన్నాయి. పలు జలవిద్యుత్ ప్రాజెక్టులు వరద ప్రభావానికి గురయ్యాయి. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ఫోన్‌లో మాట్లాడారు. అవసరమైన అన్ని సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

**నేపాల్ ప్రధానికి మోదీ ఫోన్**

భారీ వరదల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ఫోన్‌లో మాట్లాడారు. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో నేపాల్ ప్రజలకు భారతీయులంతా అండగా ఉంటారని మోదీ హామీ ఇచ్చారు. నేపాల్‌కు అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సహాయక చర్యలు, సహాయ బృందాల సమన్వయంపై ఇరు దేశాల బృందాలు సన్నిహితంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**నేపాల్‌కు భారత్ సహాయం**

వరద బాధిత నేపాల్‌కు భారత్ అత్యవసర సాయాన్ని పంపేందుకు సిద్ధమైంది. భారత వాయుసేన విమానాల ద్వారా మందులు, ఆహార పదార్థాలు, ఇతర నిత్యావసర సామగ్రిని తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ మానవతా సహాయం, విపత్తు సహాయక చర్యలలో భాగంగా ఈ సామగ్రిని పంపుతున్నారు. పరిస్థితిని బట్టి జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం సిబ్బందిని కూడా నేపాల్‌కు పంపే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో గాలింపు, రక్షణ, సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

**భారత్–నేపాల్ సరిహద్దులో అప్రమత్తత**

భారీ వరదల నేపథ్యంలో భారత్ కూడా అప్రమత్తమైంది. భారత్–నేపాల్ మధ్య ఉన్న 1,751 కిలోమీటర్ల అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సశస్త్ర సీమా బల్ (ఎస్?ఎస్?బీ) తన అన్ని విభాగాలను అప్రమత్తం చేసింది. సహాయ, రక్షణ చర్యల కోసం మొత్తం 18 బృందాలను మోహరించినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఏడు బృందాలను అత్యవసర పరిస్థితుల్లో రంగంలోకి దించేందుకు సిద్ధంగా ఉంచారు. కోషి, నారాయణి నదీ పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందన్న వాతావరణ అంచనాల నేపథ్యంలో ఎస్ఎస్‌బీ అప్రమత్తంగా ఉంది. నేపాల్‌లోని చిన్న నదుల్లోనూ ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. భారత్‌లోనూ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని ఘఘ్రా/కర్ణాలి, మహాకాళీ నదీ వ్యవస్థలకు ఆనుకుని ఉన్న సున్నిత ప్రాంతాలపై నిఘా పెంచారు. వరద పరిస్థితులు, నీటి ప్రవాహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

**గల్లంతైన వారిలో భారతీయులు**

భారీ వరదల తర్వాత నేపాల్‌లో దాదాపు 400 మంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. వీరిలో 105 మంది భారతీయులు, 37 మంది ఎన్ఆర్ఐలు ఉన్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా టిబెట్ సరిహద్దుకు ఆనుకుని ఉన్న రసువా జిల్లాలో వరదల ప్రభావం తీవ్రంగా ఉంది. గ్రామాలు, రహదారులు, ఇతర కీలక మౌలిక వసతులు దెబ్బతినడంతో సహాయక చర్యలకు సవాళ్లు ఎదురవుతున్నాయి. గల్లంతైన వారి కోసం అధికారులు గాలింపు, సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

**స్పందించిన కాంగ్రెస్**

ఇదిలా ఉండగా, నేపాల్ వరదల వల్ల జరిగిన ప్రాణనష్టం, విధ్వంసపై కాంగ్రెస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. పొరుగు దేశానికి సాధ్యమైనంత మానవతా సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కోరారు. వరదల్లో గల్లంతైన భారతీయులను గుర్తించి, వారి కుటుంబాలకు సహాయం అందించాలని చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ.. ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!



ఇరాన్ కరెన్సీ రియాల్ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఫ్రీ మార్కెట్‌లో ఒక అమెరికా డాలర్ విలువ ఏకంగా 2 మిలియన్ల (20 లక్షల) ఇరానియన్ రియాల్స్‌కు చేరింది. అమెరికా విధించిన కఠిన ఆంక్షలు, ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న యుద్ధం కారణంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఈ పరిణామాలతో సుమారు 9.2 కోట్ల జనాభా ఉన్న ఆ దేశంలో ప్రజల జీవనం దుర్భరంగా మారింది. అల్ జజీరా ప్రచురించిన ఒక కథనం ప్రకారం, దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్జాతీయ ఆంక్షలు, ముఖ్యంగా అణు కార్యక్రమంపై విధించిన ఆంక్షలు ఇప్పటికే ఇరాన్ ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచాయి. దీనికి తోడు, ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన యుద్ధం పరిస్థితిని మరింత దిగజార్చిందని ఆ కథనం పేర్కొంది. కరెన్సీ విలువ పడిపోవడంతో దేశంలో ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయింది. ఈ కరెన్సీ పతనం సామాన్యుడి జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. యుద్ధానికి ముందు 2 మిలియన్ల రియాల్స్‌కు దాదాపు 4 కిలోల టమాటాలు, అర కిలో చికెన్, లీటర్ వంట నూనె వచ్చేవి. కానీ ఇప్పుడు అవే డబ్బులకు వాటిలో సగం కూడా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. టమాటాల ధర 71 శాతం, చికెన్ ధర 74 శాతం, వంట నూనె ధర 177 శాతం పెరిగాయి. నిత్యావసరాలకే ఈ పరిస్థితి ఉంటే, మందుల ధరల పెరుగుదల మరింత తీవ్రంగా ఉంది. ఉదాహరణకు, ఇన్సులిన్ ధర 642 శాతం పెరిగింది. ధరల పెరుగుదలతో ప్రజలు మాంసం, చికెన్, కొత్త బట్టలు వంటివి కొనడం పూర్తిగా తగ్గించుకున్నారు. ప్రభుత్వ కనీస వేతనం నెలకు సుమారు 166 మిలియన్ రియాల్స్ (దాదాపు 82 డాలర్లు) ఉండగా, ఖర్చులు మాత్రం ఆకాశాన్నంటాయి. టెహరాన్‌లోని ఒక రిటైల్ వ్యాపారి తన అమ్మకాలు 40 శాతం పడిపోయాయని, చాలా వ్యాపారాలు మూతపడే ప్రమాదంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక ఆంక్షలు, యుద్ధం వల్ల దెబ్బతిన్న ఉత్పత్తి, అమెరికా నౌకాదళ దిగ్బంధనం, అంతర్జాతీయ మార్కెట్లకు దూరం కావడం వంటివి ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలని విశ్లేషకులు చెబుతున్నారు. నెల జీతంతో నెల రోజుల అవసరాలు ఎంతవరకు తీరుతాయన్నదే ఇప్పుడు ఇరాన్ ప్రజల ముందున్న అతిపెద్ద ప్రశ్నగా మారింది. కాగా, ఇరాన్‌లో పెద్ద సంఖ్యలను సులభంగా చెప్పేందుకు 10 రియాల్స్‌ను ఒక "టోమన్"గా వ్యవహరిస్తుంటారు.

# ఎన్నికల కోసం... పార్టీల వ్యూహాలు

-మొదటిపేజీ తరువాయి

తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. డిమాండ్లు ఎన్ని ఉన్నా చివరికి మూడు పార్టీలు ఒకే తాటిపైకి వచ్చి ఎన్నికలను ఎదుర్కొంటాయని కూటమి నేతలు భావిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి విజయాన్ని దృష్టిలో పెట్టుకుంటే స్థానిక పోరు కూడా ప్రతిపక్షానికి పెద్ద సవాలుగా మారనుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి సాధించిన విజయం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పునకు కారణమైంది. ఇప్పుడు అదే ఐక్యతను గ్రామ స్థాయి నుంచి నగర స్థాయి వరకు కొనసాగించడం కూటమికి ముఖ్యమైన అంశంగా మారింది. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోందన్న ప్రచారం జరుగుతోంది. 2024 ఎన్నికల్లో కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన ఆ పార్టీకి స్థానిక ఎన్నికలు తమ బలాన్ని తిరిగి నిరూపించుకునే అవకాశం కావచ్చని నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కూటమిలో విభేదాలు వస్తాయని గతంలో చేసిన అంచనాలు ఫలించకపోవడంతో ఇప్పుడు కొత్త వ్యూహంతో ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి వైసీపీకి ఏర్పడింది. కొంతకాలం క్రితం వామపక్ష పార్టీలతో కలిసి పనిచేసే అవకాశాలపై చర్చ జరిగింది. ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటాలు నిర్వహించాలనే ఆలోచన కూడా తెరపైకి వచ్చింది. అయితే ఆ స్థాయిలో రాజకీయ అవగాహన ముందుకు సాగలేదు. వామపక్షాలు తమ కార్యక్రమాలతో కొనసాగుతుండగా, వైసీపీ కూడా తన రాజకీయ మార్గంలోనే పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. స్థానిక ఎన్నికలను 2024 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చకూడదని వైసీపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రెండేళ్ల కాలంలో రాజకీయ పరిస్థితులు మారాయని, ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిందని ఆ పార్టీ అంచనా వేస్తోంది. తమకు గతంలో బలమైన పట్టు ఉన్న ప్రాంతాలను నిలబెట్టుకోవడంతో పాటు కూటమికి అనుకూలంగా వెళ్లిన కొన్ని స్థానాల్లో తిరిగి పుంజుకోవాలని వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అయితే స్థానిక ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికల కంటే భిన్నంగా ఉంటాయి. అభ్యర్థి వ్యక్తిగత ప్రభావం, స్థానిక సమస్యలు, సామాజిక సమీకరణాలు, గ్రామ స్థాయి సంబంధాలు ఫలితాలను ప్రభావితం చేస్తాయి. అందువల్ల ఈసారి ఎవరి అంచనాలు ఎంతవరకు నిజమవుతాయన్నది ఎన్నికల ఫలితాల తర్వాతే స్పష్టమవుతుంది. మొత్తానికి ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు కూటమి వర్సెస్ వైసీపీ మధ్య ప్రధాన పోరుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు, ఇతర రాజకీయ సంస్థలు పోటీ చేసినా ప్రధాన రాజకీయ దృష్టి మాత్రం ఈ రెండు శిబిరాలపైనే ఉండనుంది. 2024లో కూటమికి వచ్చిన భారీ ఓటు మద్దతును అది ఎంతవరకు నిలబెట్టుకుంటుందో, వైసీపీ తన ఓటు శాతాన్ని ఎంతవరకు పెంచుకుంటుందో ఈ ఎన్నికలు తేల్చనున్నాయి.



### తెరపైకి కులం కార్డు...

వైసీపీ నేతలు కుటుంబ వివాదాలకు, చేసిన నేరాలకు కులం రంగు పులుముకుంటున్నారు. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును, అతని కుమారుడిని ఈడీ అరెస్టు చేసింది. లిక్కర్ రవాణా టెండర్లలో వందల కోట్ల అక్రమాలు, దొంగ ఇన్‌వాయిస్‌లు, లగ్జరీ ఆస్తుల కొనుగోలుపై ఆధారాలతో దర్యాప్తు సంస్థ చర్యలు తీసుకుంటే? దానికి రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, రాజకీయ కక్ష సాధింపులకు గానీ ముడిపెడుతూ బీసీ రంగు పులిమి బయటపడాలనుకుంటున్నారు. మరొకవైపు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి బైక్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన దానయ్య అనే నిరుపేద గొర్రెల కాపరి బీసీ కాదా? ఆ నిరుపేద కుటుంబానికి కనీస సానుభూతి తెలపకపోగా, నిందితుడిని రక్షించేందుకు చేసిన ప్రయత్నాలు ఏ తరహా బీసీ ఉద్ధరణకు సంకేతం? బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాల్సింది పోయి, కేసును నీరుగార్చే ప్రయత్నం చేసిన నేతలకు బీసీల పట్ల నిజమైన ప్రేమ ఉందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నేరం చేసింది తమ వర్గం వారైతే ఒక న్యాయం, నిరుపేదలు బాధితులైతే మరో న్యాయమా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇక మరో నేత జోగి రమేష్ వ్యవహారంలోనూ ఇదే తీరు కనిపిస్తోంది. క్రిస్టియన్ మతాన్ని స్వీకరించిన వ్యక్తి సామాజిక మూలాలను పొలిటికల్ మైలేజ్ కోసం వాడుకుంటున్నారు. కుటుంబ వివాదంలో.. తమ కోడలికి అన్యాయం చేశారన్నది బహిరంగ నిజం. మరి ఆమె బీసీ బిడ్డ కాదా?. కుటుంబాన్ని సక్రమంగా ఉంచుకోలేక బీసీ అని కేకలేస్తే పనవుతుందా? .ఆర్థిక అక్రమాలు, తీవ్రమైననేరాలు , నిరుపేదల ప్రాణాలు తీసిన సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు విచారణ ఎదుర్కొనాల్సిందే. కేవలం వైఎస్సార్‌సీపీలో ఉంటేనే బీసీలు అవుతారా? ఇతర పార్టీల్లోని వారు, సాధారణ ప్రజలు బీసీలు కాదా? చేసిన తప్పుల తీవ్రతను కప్పిపుచ్చుకోవడానికి కులాన్ని, మతాన్ని కేడర్‌గా వాడుకోవాలనుకుంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. చట్టం తన పని తాను చేసుకుపోతున్నప్పుడు కులం వెనుక దాక్కోవాలనుకోవడం రాజకీయ చేతకానితనం అవుతుంది. కానీ వైసీపీ నేతలకు తెలిసిన విద్య అదే.

# టీడీపీ సోషల్ మీడియా టాస్క్
# టార్గెట్ జెన్ జీ, ఆల్ఫా

**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పాలనతో పాటు ప్రజలతో సమాచార సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా యువతను చేరుకోవడానికి సోషల్ మీడియాను సమర్థంగా ఉపయోగించుకోవాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సూచించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం యువతలో వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి డిజిటల్ వేదికలకు ఉన్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వారికి చేరువ చేయాలన్నది ఆయన ఆలోచనగా కనిపిస్తోంది. ఇటీవలి కాలంలో రాజకీయ పార్టీలకు సోషల్ మీడియా ఎంత కీలకంగా మారిందో పలు పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా యువతలో రాజకీయ చర్చలు ఎక్కువగా డిజిటల్ వేదికలపైనే జరుగుతున్నాయి. ఒక అంశంపై ప్రజాభిప్రాయాన్ని వేగంగా ప్రభావితం చేయడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలను నేరుగా ప్రజలకు వివరించేందుకు కూడా సోషల్ మీడియా ఉపయోగపడుతోంది. ఈ మార్పును గుర్తించిన బీజేపీ కూడా డిజిటల్ ప్రచారంపై ప్రత్యేకంగా దృష్టి పెడుతోంది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోనూ కూటమి ప్రభుత్వం సోషల్ మీడియా వ్యవస్థను మరింత చురుగ్గా మార్చాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో కొంతమంది మంత్రుల డిజిటల్ కార్యకలాపాలపై చంద్రబాబు వివరాలు తెలుసుకున్నట్లు తెలుస్తోంది. నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వంగలపూడి అనిత , ఫరూక్ , కొండపల్లి శ్రీనివాస్ (తదితరులు తమ కార్యక్రమాలు, ప్రజా సంబంధిత విషయాలను సోషల్ మీడియా ద్వారా పంచుకుంటున్నారని చర్చ జరిగింది. అయితే ఇంతటితో సరిపోదని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. ప్రతి మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ తమ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజలతో నిర్వహిస్తున్న సమావేశాలు, సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను డిజిటల్ మాధ్యమాల ద్వారా వివరించాలని సూచించినట్లు తెలుస్తోంది. ఒకే వేదికకు పరిమితం కాకుండా ప్రజలు ఎక్కువగా ఉపయోగించే అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన చెప్పినట్లు సమాచారం. ముఖ్యంగా వచ్చే రెండేళ్లలో యువ ఓటర్ల ప్రాధాన్యం మరింత పెరగనుందని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. యువతకు ప్రభుత్వం ఏం చేస్తోంది, ఉపాధి, విద్య, పరిశ్రమలు, సాంకేతిక రంగాల్లో ఎలాంటి అవకాశాలు కల్పిస్తోంది అనే విషయాలను వారికి సులభంగా అర్థమయ్యే విధంగా చెప్పాల్సిన అవసరం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన 'జగన్ 2.0' యాప్ కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. డిజిటల్ వేదికల ద్వారా ప్రజలతో నిరంతర సంబంధం కొనసాగించే విషయంలో రాజకీయ నాయకులు మరింత ముందుండాలని చంద్రబాబు సూచించినట్లు తెలుస్తోంది. ప్రజలు ప్రశ్నిస్తే స్పందించడం, సమస్యలను గుర్తించి పరిష్కరించడం, చేసిన పనులను పారదర్శకంగా వివరించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే సోషల్ మీడియాపైనే పూర్తిగా ఆధారపడకుండా ప్రధాన మీడియాకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. టెలివిజన్, పత్రికలు, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా.. అన్ని వేదికలను సమన్వయంతో ఉపయోగించినప్పుడే ప్రభుత్వ సందేశం విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తుందని భావిస్తున్నారు. మొత్తంగా కూటమి ప్రభుత్వం డిజిటల్ కమ్యూనికేషన్‌ను మరింత బలోపేతం చేసి యువతతో ప్రత్యక్ష సంబంధం పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది



## జోగి ఫ్యామిలీ అడ్డంగా బుక్...

**విజయవాడ :** మాజీ మంత్రి జోగి రమేష్ తన కుటుంబాన్ని రాజకీయాల కోసం వీధిన పడేసారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కోడలిని కుమార్తె కంటే బాగా చూసుకున్నానని ప్రకటించారు. ఇదంతా కల్పితం మాత్రమేనని.. దీని వెనుక చంద్రబాబు, లోకేష్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఉన్నారని.. పెద్ద పెద్ద వారి కుటుంబాల్లోనే వివాదాలు ఉన్నాయని.. తన కుటుంబంలో కేవలం తన కుమారుడు, కోడలి మధ్య విభేదాలు మాత్రమేనని.. తమ కోడలి ఫిర్యాదు కంటే ముందే తాము విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు నిన్ననే జోగి రమేష్ మీడియా ముఖంగా ప్రకటన చేశారు. నెల రోజులుగా క్షోభ అనుభవిస్తున్నామని చెప్పుకొచ్చారు. అయితే ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ జోగి రమేష్ కోడలు మేఘన, ఆమె తండ్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించే ప్రయత్నం చేశారు. తనకు అత్తవారింట్లో ఎదురైన పరిణామాల గురించి వివరిస్తూ కన్నీటి పర్యంతం అయ్యారు మేఘన. సంసారానికి పనికిరాని లోపం కొడుకు జోగి రాజీవ్ కు ఉందని తెలిసి.. కేవలం పరువు, భారీ కట్నం కోసమే తమకు అబద్ధాలు చెప్పి మోసపూరితంగా పెళ్లి చేస్తారని మేఘన కుండబద్దలు కొట్టారు. మరింత అదనపు కట్నం తెస్తేనే నీ నీ భర్తకు ఫీలింగ్స్ వస్తాయి.. నువ్వు సంతోషంగా ఉంటావు అంటూ జోగి రమేష్ భార్య శకుంతల తనను చిత్రహింసలకు గురి చేసిందని మేఘన చెప్పారు. బయట సమాజానికి హిందూ సంప్రదాయ కుటుంబం గా బిల్డప్ ఇచ్చే జోగి రమేష్ ఇంట్లో.. అసలు స్వరూపం వేరని.. వారిది పక్కా క్రిస్టియన్ కుటుంబమని మేఘన ఆధారాలతో సహా బయటపెట్టారు. కొత్తగా అత్తవారింట్లో అడుగుపెట్టిన తనకు పూజ చేసేందుకు ప్రత్యేకమైన గది కూడా లేదని.. తాను హిందూ దేవుళ్ళ ఫోటోలు పెట్టి పూజలు చేస్తుంటే అడ్డుకునేవారని కొచ్చారు. హారతి పళ్లాలు, అగరబత్తులను నేలకేసి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ అత్త హిందూ దేవుళ్లను అసభ్యంగా దూషిస్తూ.. బలవంతంగా మతం మార్చేందుకు విపరీతంగా ఒత్తిడి చేశారని ఆరోపించారు.

## ఇక రాష్ట్రమంతటా 'సంజీవని'..

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. ఈ సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత ఆరోగ్య సేవలు, ప్రతి పౌరునికి డిజిటల్ హెల్త్ రికార్డులు, వ్యాధుల ముందస్తు గుర్తింపు, సరైన చికిత్స, ఆ తర్వాత ఫాలో-అప్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో ఈ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అమలు చేస్తే వైద్య సేవల్లో పెను మార్పులు తీసుకురావచ్చని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్య సమాచారం యొక్క గోప్యతకు, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు అధికారులను గట్టిగా ఆదేశించారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి సంబంధించిన అప్‌డేట్‌లను నేరుగా వారి మొబైల్ ఫోన్‌లకే పంపేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సూచించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి, నివారణ చర్యలు చేపట్టడం, సరైన సమయంలో చికిత్స అందించడం ద్వారా కుటుంబాలపై పడే వైద్య, విద్యా ఖర్చుల భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధనలో 'సంజీవని' ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

## ఆ శాఖకు నేను సంరక్షకుడిని మాత్రమే:

-మొదటిపేజీ తరువాయి

ప్రతిభావంతులకు ఫార్చ్యూన్ ఇండియా సంస్థ '40 అండర్ 40' పేరుతో ముంబైలో అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్, మంత్రి నారా లోకేశ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో భాగంగా, డైరీ రంగంలో విలువ ఆధారిత ఉత్పత్తుల విభాగంలో హెరిటేజ్ సంస్థ సాధించిన ప్రగతికి గాను, ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రహ్మణికి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ చేతుల మీదుగా 'ఫార్చ్యూన్ ఇండియా 40 అండర్ 40' అవార్డును ప్రదానం చేశారు.

### ఏపీ పెట్టుబడుల రహస్యం ఇదే

అనంతరం జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఆర్పీఎస్జీ గ్రూప్ వైస్ చైర్మన్ శాశ్వత్ గోయెంకా అడిగిన పలు ప్రశ్నలకు ఆయన ఆసక్తికర సమాధానాలిచ్చారు. "ప్రభుత్వ నిర్వహణలో మీరు క్రమశిక్షణ పాటిస్తున్నారు. పొదుపు గురించి మాట్లాడారు. ఈ ఆలోచన మీకు ఎక్కడి నుంచి వచ్చింది?" అని గోయెంకా ప్రశ్నించగా, లోకేశ్ బదులిచ్చారు. "వ్యాపారంలో అయినా, రాజకీయాల్లో అయినా మనం నిర్వహించే సంస్థలకు కేవలం సంరక్షకులం మాత్రమేనని నేను బలంగా నమ్ముతాను. ఒక మంత్రిగా నేను ఇక్కడికి వచ్చింది కేవలం మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖకు సంరక్షకుడిగా మాత్రమే. గతంలో వ్యాపారంలో, ఇప్పుడు ప్రభుత్వ బాధ్యతల్లోనూ ఇదే విధానాన్ని అనుసరిస్తున్నాను" అని వివరించారు. పెట్టుబడుల కోసం అన్ని రాష్ట్రాలు పోటీ పడుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టేది ఏమిటన్న ప్రశ్నకు లోకేశ్ రెండు ప్రధాన కారణాలను తెలిపారు. "మొదటిది, మేము అనుసరించే మూడు 'ఎస్'ల విధానం. స్పీడ్ (వేగం), సర్వీస్ (సేవ), స్టెబిలిటీ (స్థిరత్వం). మేము ఎంత వేగంగా అనుమతులు ఇస్తున్నామో చాలా పరిశ్రమలకు తెలుసు. ఇక సర్వీస్ విషయానికొస్తే, పెట్టుబడిదారులకు వారి ప్రాజెక్టుల పురోగతిపై ప్రతి శనివారం రాత్రి నేనే స్వయంగా మెసేజ్ పంపి ఫీడ్‌బ్యాక్ ఇస్తాను. మూడోది, విధానాల్లో స్థిరత్వం. ప్రభుత్వాలు మారినా మా విధానాలు కొనసాగుతాయి. ఇది పెట్టుబడిదారులకు భరోసా ఇస్తుంది" అని లోకేశ్ అన్నారు. "రెండో ముఖ్య కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు గారు. సీబీఎన్ అంటే అదొక బ్రాండ్. ఆయనకు అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. పెట్టుబడులకు అవసరమైన తలుపులు తెరువగల ముఖ్యమంత్రి ఉండటంతో మా పని సగం సులభమవుతుంది. మిగిలిన సగం పనిని నేను సమావేశ మందిరంలో ఒప్పందాన్ని ఖరారు చేయడం ద్వారా పూర్తి చేస్తాను. మా ఇద్దరి భాగస్వామ్యమే ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలుపుతోంది" అని లోకేశ్ తెలిపారు. కుటుంబ వ్యాపారాల్లో ఉన్న యువత తమ కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి, కొత్త రంగాల్లో పరిశోధనలపై భారీగా పెట్టుబడులు పెట్టాలని లోకేశ్ పిలుపునిచ్చారు. అంతరిక్షం, క్వాంటమ్ టెక్నాలజీ, మెటీరియల్ సైన్సెస్ వంటి రంగాల్లో భారతదేశం ఎంతో సాధించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. "రేపటి తరం గర్వపడేలా ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి నగరం చరిత్ర సృష్టించబోతోంది. ప్రపంచమంతా చెప్పుకునేలా ఒక మోడల్‌ను ఏపీలో నిర్మించాలన్నది మా లక్ష్యం. ఈ మార్పులో మీరంతా భాగస్వాములు కావాలి. మేము చేసే ప్రతి తప్పు నుంచి నేర్చుకోవడానికి, రాష్ట్రాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దడానికి మీ సలహాలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం" అని యువ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి లోకేశ్ అన్నారు.

## రాయలసీమకు జగన్ ఏం చేశారు?



-మొదటిపేజీ తరువాయి

పోతిరెడ్డిపాడులకు ఏం చేశారో చెప్పుకోలేని దుస్థితిలో ఆయన ఉన్నారు" అని దుయ్యబట్టారు. "సూపర్ ఎల్ నినో ప్రభావంతో గతేడాది 2,000 టీఎంసీలు వచ్చిన శ్రీశైలంకు ఈసారి కేవలం 208 టీఎంసీల నీరే వచ్చింది. ఇందులో మన వాటా 66 శాతమే. అయినా రాయలసీమ తాగునీటి అవసరాల కోసం ప్రతిరోజూ 11,500 క్యూసెక్కుల నీటిని పంపిస్తున్నాం. నీటిని పొదుపుగా వాడుకోవాలని, 2027 జులై వరకు తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని మే నెల నుంచే రైతులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం" అని మంత్రి వివరించారు. తెలంగాణ విద్యుదుత్పత్తి వల్ల శ్రీశైలం నీరు వృథా అవుతోందన్న జగన్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "శ్రీశైలంలో విద్యుదుత్పత్తి చేస్తే ఆ నీరు నాగార్జునసాగర్‌కే వస్తుందన్న కనీస జ్ఞానం ఐదేళ్లు సీఎంగా చేసిన వ్యక్తికి లేకపోవడం విడ్డూరం. ఆ నీరు కూడా మన తాగునీటి అవసరాలకే ఉపయోగపడుతుంది. అనవసర విద్యుదుత్పత్తిని నియంత్రించాలని ఇప్పటికే కేఆర్ఎంబీకి, కేంద్ర జలశక్తి శాఖకు లేఖలు రాశాం" అని తెలిపారు.

### జగన్ ఐదేళ్లలో ఏం చేశారు?

"2019లో 49 సీట్లు ఇచ్చి గెలిపిస్తే రాయలసీమకు ఏం చేశారో జగన్ గుండెల మీద చేయి వేసుకుని చెప్పగలరా?" అని నిమ్మల ప్రశ్నించారు. అంతేకాదు, గత ప్రభుత్వ వైఫల్యాలను ఏకరువు పెట్టారు. శ్రీశైలం: ప్రాజెక్టుకు ప్రమాదం ఉందని సీడబ్ల్యూసీ హెచ్చరించినా ఐదేళ్లలో పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.203 కోట్లతో మరమ్మతులు చేపట్టింది.

తుంగభద్ర: సీమకు జీవనాధారమైన ఈ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నా పట్టించుకోలేదు. మా ప్రభుత్వం 33 గేట్లను మార్చి 105 టీఎంసీల నీటిని నిల్వ చేసేలా చర్యలు తీసుకుంది.

గోరుకల్లు: రిజర్వాయర్ ప్రమాదంలో ఉందని అధికారులు హెచ్చరించినా ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. మేము రూ.59 కోట్లతో టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టాం.

హంద్రీ-నీవా: ఐదేళ్లలో జగన్ చేయలేని పనులను, మా ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.3,860 కోట్లతో చేపట్టింది. తిరుమల వరకు కృష్ణా జలాలను తీసుకెళ్లేందుకు మరో రూ.1,300 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టింది.

వైసీపీ పాలనలో రాయలసీమకు మోసం తప్ప ఏమీ జరగలేదని వారి పార్టీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డే స్వయంగా చెప్పారని నిమ్మల రామానాయుడు గుర్తుచేశారు.


# బెరాకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 36 మంది లబ్ధిదారులకు రూ.16.78 లక్షల సాయం

**మచిలీపట్నం ఆగస్టు 26(మీ వార్త ప్రతినిధి)**

విద్య, వైద్యం, గృహ నిర్మాణానికి ఆర్థిక సహకారం -- చెక్కులు, ల్యాప్‌టాప్‌లు, నిత్యావసర సరుకులు అందజేత

మచిలీపట్నం: విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి అవసరాలకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు బెరాకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో చేయూత అందించారు. మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బి.ఎస్. కిరణ్ పాల్ సహకారంతో మొత్తం 36 మంది లబ్ధిదారులకు రూ.16 లక్షల 78 వేల విలువైన ఆర్థిక సహాయం, ఇతర సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా అవసరాల కోసం రూ.10 లక్షల 37 వేల విలువైన సహాయాన్ని, వైద్య అవసరాల కోసం రూ.1 లక్ష 40 వేల ఆర్థిక సహాయాన్ని, గృహ నిర్మాణానికి రూ.5 లక్షల 2 వేల విలువైన సహాయాన్ని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

మొత్తంగా రూ.16 లక్షల 78 వేల మేరకు లబ్ధిదారులకు సహాయం అందించారు.జిల్లా విద్యాశాఖ అధికారి వై. సుబ్బారావు, రాష్ట్ర టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు, ల్యాప్‌టాప్‌లు, నిత్యావసర సరుకులు, గృహ నిర్మాణ సామగ్రిని అందజేశారు.విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల




కారణంగా చదువుకు దూరం కాకుండా అవసరమైన సహకారం అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.అలాగే వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం, సొంత ఇల్లు నిర్మించుకోవాలనే నిరుపేదల కలను సాకారం చేసేందుకు గృహ నిర్మాణ సామగ్రిని అందించడం ద్వారా బెరాకా మినిస్ట్రీస్ మానవతా దృక్పథంతో సేవలందిస్తోందని తెలిపారు.సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు తమ వంతు సహాయాన్ని అందిస్తూ విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి ప్రాథమిక అవసరాలకు బెరాకా మినిస్ట్రీస్ అండగా నిలుస్తోందని నిర్వాహకులు తెలిపారు.డాక్టర్ బి.ఎస్. కిరణ్ పాల్ సహకారంతో భవిష్యత్తులో కూడా మరింత మంది పేదలకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నగర అధ్యక్షులు లోగిశెట్టి వెంకట స్వామి,చిన్నం శివ, గండికోట అంజిబాబు, బెరకా మినిస్ట్రీస్ కార్యవర్గ సభ్యులు అడపా గణేష్, సాయి, తిరుమని వెంకటేశ్వర రావు, కప్పిరి అశ్రీవదాం, శ్రీమతి కాగిత రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరంలో ఘనంగా మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు

**ప్రత్యేక ప్రార్ధనలు, జూల్స్‌తో సందడిగా నిర్వహణ --- శాంతి, కరుణ, ప్రేమ సందేశాన్ని చాటిన మత పెద్దలు**

**పోలవరం మీ వార్త ఆగస్టు 26** పోలవరంలో హజరత్ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలను పోలవరంలో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు, నమాజులు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మిలాద్ ఉన్ నబి పవిత్ర ఊరేగింపు (జూల్స్)ను ఉత్సాహంగా ప్రారంభించారు.

పవిత్ర జూల్స్ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పాల్గొంటూ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన శాంతి, కరుణ, ప్రేమ, సోదరభావం వంటి విలువలను స్మరించుకున్నారు. ఊరేగింపు సందర్భంగా భక్తి గీతాలు, నాత్‌లు ఆలపిస్తూ ప్రవక్త జీవిత విశేషాలను స్మరించుకున్నారు. కార్యక్రమం



ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ సందర్భంగా మత పెద్దలు, ఇమామ్ మహమ్మద్ తౌహీద్ రజా మాట్లాడుతూ.. ప్రపంచానికి శాంతి, కరుణ, ప్రేమ, సోదరభావం వంటి గొప్ప సందేశాలను అందించిన మహనీయుడు హజరత్ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం మానవాళికి ఆదర్శప్రాయమని, ప్రతి ఒక్కరూ ఆయన బోధనలు, జీవన విధానాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.

ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మానవులందరూ పరస్పరం ప్రేమ, గౌరవం, సోదరభావంతో జీవించాలని బోధించారని ఆయన తెలిపారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పట్ల దయ, కరుణతో వ్యవహరించడం, పేదలు, నిరుపేదలు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం వంటి విలువలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

# సేవే లక్ష్యం.. ప్రేమే మార్గం.. మదర్ థెరిస్సా స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి**, ఆగస్టు, 26 మాతృమూర్తి మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆమె సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బోణం సత్యవర ప్రసాద్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం స్థానిక కాటన్ పార్కులోని మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛాంబర్ ముఖ్య సలహా దారు, రెస్టారెంట్ యూనియన్ అధ్యక్షులు నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా పేదలు, అనాథలు, నిరాశ్రయులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మదర్ థెరిస్సా చేసిన సేవలు మానవత్వానికి గొప్ప ఆదర్శమని అన్నారు. ప్రేమ, కరుణ, దయ, సేవాభావమే ఆమె జీవితానికి ప్రధాన సూత్రాలని పేర్కొన్నారు. మదర్ థెరిస్సా చేసిన నిస్వార్థ సేవలకు అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయని నల్లా పవన్ కుమార్ తెలిపారు. 1962లో భారత ప్రభుత్వం ఆమెకు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేసింది, 1969లో అంతర్జాతీయ అవగాహన, మానవతా సేవలకు గుర్తింపుగా జవహర్‌లాల్ నెహ్రూ అవార్డు లభించింది, 1971లో పోప్ జాన్ ఠఠ××× శాంతి బహుమతి అందుకున్నారు, 1973లో టెంపుల్టన్ ప్రైజ్ను అందుకున్నారు. 1976లో భారతదేశంలోని ప్రముఖ గౌరవాలలో ఒకటైన నెహ్రూ అవార్డు ఫర్ ఇంటర్నేషనల్ అండర్‌స్టాండింగ్ను అందుకున్నారు. 1979లో పేదలు, అనాథలు, నిరుపేదలు, రోగుల కోసం చేసిన అపారమైన



సేవలకు ప్రపంచ అత్యున్నత గౌరవాల్లో ఒకటైన నోబెల్ శాంతి బహుమతి లభించింది.1980 లో భారత ప్రభుత్వం ఆమెకు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ప్రదానం చేసింది. 1982లో బ్రిటన్ ప్రభుత్వం ఆమెకు ఆర్డర్ ఆఫ్ మెరిట్ గౌరవాన్ని అందించింది. మదర్ థెరిస్సా 1997 సెప్టెంబర్ 5న మరణించినప్పటికీ, ఆమె సేవా స్ఫూర్తి నేటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి మార్గదర్శకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. 2016 సెప్టెంబర్ 4న పోప్ ఫ్రాన్సిస్ ఆమెను కాథలిక్ చర్చిలో సెయింట్ థెరిస్సా ఆఫ్ కలకత్తాగా ప్రకటించారని తెలిపారు. ప్రపంచం మొత్తం మదర్ థెరిస్సా సేవలను గుర్తించి అనేక అవార్డులు, గౌరవాలు అందించినప్పటికీ.. ఆమె మాత్రం పేదలకు, అనాథలకు, రోగులకు సేవ చేయడాన్నే తన జీవిత లక్ష్యంగా భావించారని నల్లా పవన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ మార్కెట్ అధ్యక్షులు ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి, వలవల శివరావు, యర్రంశెట్టి నారాయణ మూర్తి, నమ్మిన వీరబాబు, నంద్యాల బుజ్జి, గోకరకొండ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ లభ్యం కావడంపై హర్షం

**అమలాపురం,మీ వార్త ప్రతినిధి**, ఆగస్టు, 26సముద్రంలో చేపల వేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ లభ్యం కావడంతో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన జనసైనికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ నెల 3వ తేదీన ఏడుగురు మత్స్యకారులు సముద్రం వేటకు వెళ్లి గల్లంతై,26 రోజులుగా వారి ఆచూకీ తెలియక భార్యాపిల్లలు తీవ్ర వేదనకు గురి కావడంతో నియోజకవర్గ జనసైనికులు ఓడలరేవుకు వెళ్లి ఆయా కుటుంబాలను పరామర్శించి వాదార్చడంతోపాటు తమ వంతుగా సాయం అందించారు. మత్స్యకారులు గల్లంతైన సంఘటనతో తీవ్రంగా స్పందించిన అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వారి ఆచూకీ కోసం ఎంతో ప్రయత్నించారన్నారు. సముద్రంలో ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి కోస్ట్ గార్డులు,డ్రోన్ కెమెరాలు,ఇతర దర్యాప్తు సంస్థల ద్వారా గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.మత్స్యకారులు కోలకత్తా తీరానికి సురక్షితంగా చేరుకున్నారన్న వార్తపై జనసైనికులు హర్షం వెలిబుచ్చారు.ఆయన కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు కల్వకొలను తాతాజీ,ఇసుకపట్ల రఘు బాబు,చిక్కం సుధా మోహన్, ఆకుల సూర్యనారాయణ మూర్తి,కంకిపాటి వీరబాబు, ఆకుల బుజ్జి,పోలిశెట్టి బాబు, గోళ్ల కమల తదితర నాయకులు పాల్గొన్నారు.మత్స్యకారుల ఆచూకీ కోసం తీవ్రంగా ప్రయత్నించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు మత్స్యకారుల తరపున అమలాపురం జనసైనికులు కృతజ్ఞతలు తెలిపారు.



## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి :

**సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకులు డిమాండ్**



**జంగారెడ్డిగూడెం, ఆగస్టు 26 ( మీ వార్త ప్రతినిధి ):** భారీగా పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కెవి రమణ డిమాండ్ చేశారు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముఖ్యుల సమావేశం బుధవారం మొల్లేటి శ్రీను అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కెవి రమణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహిరంగంగానే కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. నేడు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని 25 కేజీల బియ్యం బస్తా కి 200 నుంచి 300 పెరిగిందని నిత్యవసర వస్తువు ధరలు పేద మధ్యతరగతి వర్గాలు భరించలేని విధంగా పెరిగాయని విమర్శించారు కార్పొరేట్ సంస్థలకు లాభాల కోసమే నిత్యవసర సరుకులు బ్లాక్ చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు పెట్రోల్ లో ఇత్తనాల్ కలుపుతామని దానివలన పెట్రోల్ రేట్లు తగ్గుతాయి అని కేంద్రం ప్రకటించి 25 రూపాయలకు తయారయ్యే ఇత్తనాల్ 20 శాతం పెట్రోలు లో కలిపి 118 అమ్మడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు.మరోపక్క అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర ప్రకారం దేశంలోకి పెట్రోల్ డీజిల్ వచ్చేసరికి లీటర్ కి 50 రూపాయలు లోపే పడుతుందని కానీ దానికి రెండింతలు వేసి మన దేశంలో అమ్ముతూ కార్పొరేట్ సంస్థలు భారత ప్రజలను దోచుకుంటున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజల సంక్షేమాన్ని ప్రజల బాధలను విస్మరించి కార్పొరేట్ సంస్థల కోసమే ఈ విధంగా ప్రజలను మోసం చేస్తున్నారని భవిష్యత్తులో ఇదే విధానం కొనసాగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు ఈ సమావేశంలో గంపల వెంకటేష్, యాదాల వెంకటేశ్వరరావు, కె రామలక్ష్మి, ఎం వరలక్ష్మి, దొండపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల రహదారి సమస్యలు పరిష్కరించాలి.

**ఏపీఎంసీడీసీ చైర్మన్ చిన్నపల్లి శ్రీనుకు జనసేన నాయకుడు చిట్టం మురళి వినతి.**



**అనంతగిరి/?మంగళగిరి,ఆగస్టు 26 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోని గిరిజన గ్రామాలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టం మురళి మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏపీఎంసీడీసీ చైర్మన్ చిన్నపల్లి శ్రీనుకు వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ..పినకోట పంచాయతీ వీరభద్రపురం గ్రామం నుంచి జీనబదు పంచాయతీ వలసల గరువు వరకు సుమారు 5 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి,అలాగే కొండిబ పంచాయతీ సాడ జంక్షన్ నుంచి కోసమామిడి కప్పటి వలస వరకు కొత్త రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.?రోడ్డు సౌకర్యం లేకపోవడంతో గిరిజనులు నిత్యం అవస్థలు పడుతున్నారని,ముఖ్యంగా అత్యవసర వైద్య పరిస్థితుల్లో గ్రామాలకు అంబులెన్స్‌లు రాక గర్భిణులు,వృద్ధులు,చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.అంతేకాకుండా వీరభద్రపురం--వలసల గరువు వాసులు రైవాడ రిజర్వాయర్ మీదుగా వర్షాకాలంలో పడవలపై ప్రమాదకర ప్రయాణం చేస్తున్నారని వివరించారు. ఈ రహదారులు పూర్తయితే గిరిజన ప్రాంతాలకు విద్య,వైద్యం,వ్యవసాయ ఉత్పత్తుల రవాణా మెరుగవుతాయని తెలిపారు.ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులతో పరిశీలన చేయించి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యదర్శి పాంగి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## జిల్లా టీడీపీ సమావేశంలో పాల్గొన్న గుమ్మళ్ళ నాగార్జున



**టీ. నరసాపురం, ఆగస్ట్ 26 (మీ వార్త విలేఖరి ):**టీడీపీ పార్లమెంట్ పరిధిలో జరిగే సమావేశం లో జిల్లా కార్యదర్శి గుమ్మళ్ళ నాగార్జున పాల్గొన్నారు. ప్రతి నెల నాల్గవ బుధవారం ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు బడేటి చంటి అధ్యక్షతన జరిగిన సమావేశం లో జిల్లా మెయిన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టత్మకంగా జరిపిన డోర్ టూ డోర్ కార్యక్రమం మరియు కొత్త పింఛన్లు, ప్రభుత్వం నిర్మించే నూతన గృహాలు పలు అంశాలు పై ఈ సమావేశం లో చర్చలు జరిపారు. జిల్లా లో వెనకబడి ఉన్న అభివృద్ధి పనులు చెయ్యాల్సిన వాటి గురించి చర్చించారు.

# టీడీపీ నేత పల్లపాటికి బ్రైన్ స్ట్రోక్..

మణిపాల్ శస్త్ర చికిత్స - మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శ



**మచిలీపట్నం ఆగస్టు 26(మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లపాటి సుబ్రమణ్యం గారు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై మణిపాల్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకుని, వారిని ఆసుపత్రిలో కలిసి పరామర్శించిన మంత్రి కొల్లు రవీంద్ర .

# మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటటం జరిగింది



వనమహోత్సవంలో భాగంగా తల్లాడ మండలం మల్లవరం గ్రామపంచాయతీలో సర్పంచ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మల్లారం టు గంగాదేవిపాడు రోడ్డులో మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటడం చాలా అవసరమని గుర్తు చేశారు అదేవిధంగా గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో మరియు పొలాలలో విరివిగా మొక్కలు నాటాలని అందుకు అవసరమైన మొక్కలు గ్రామపంచాయతీ నర్సరీలో సిద్ధంగా ఉన్నాయని వాటిని తీసుకెళ్లి నాటాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తల్లాడ ఎంపీడీవో శ్రీ అంబటి శ్రీధర్ రాజు తల్లాడ మండల వైద్యాధికారి మరియు ఏపీవో కోటయ్య గ్రామ ఉపసర్పంచ్ ధారావత్ యశోద మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు తోట మురళి బెల్లంకొండ అంజయ్య వార్డు సభ్యులు పసుపులేటి కోటేశ్వరరావు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య అంజయ్య గ్రామపంచాయతీ సెక్రటరీ సిద్ధిక్ మియా ఫీల్డ్ అసిస్టెంట్ పైల్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# జట్లపాలెంలో శ్మశాన వాటిక విశ్రాంతిభవనం పనులు పునః ప్రారంభించిన ఎంపీపీ వెంకటలక్ష్మి



**పెంటపాడు ఆగస్టు 26 (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు మండలం జట్లపాలెం గ్రామంలో అసంపూర్తిగా నిలిచిన ఎస్సీ శ్మశాన వాటిక విశ్రాంతి భవన నిర్మాణ పనులను బుధవారం మండల పరిషత్ నిధులు రూ.3లక్షలతో పెంటపాడు మండల పరిషత్ అధ్యక్షురాలు కట్టుబోయిన వెంకటలక్ష్మి కృష్ణ ప్రసాద్ పునః ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో పెంటపాడు మండలం అభివృద్ధికి దూరంగా ఉందన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలోని అన్ని అనుసంధాన రహదారులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే జట్లపాలెంలో ఎస్సీ స్మశాన వాటిక విశ్రాంతి భవనానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులు రూ.3లక్షలు కేటాయించినట్లు వివరించారు. ఎస్సీ కాలనీ వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి రూ.16లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. గౌడ పేటలో అసంపూర్తిగా నిలిచిన రహదారి నిర్మాణానికి మరో రూ.2లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. జనసేన పార్టీ పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్లా బాబీ మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అనే విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందన్నారు.ఆయన అడుగుజాడల్లోనే ఎంపీపీ వెంకటలక్ష్మి మండల పరిషత్ నిధులను అభివృద్ధికి కేటాయిస్తూ గ్రామాల అభ్యున్నతికి సహకరిస్తున్నారన్నారు. అతి తక్కువ కాలంలోనే ఎంపీపీ వెంకటలక్ష్మి మండలం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని ప్రశంసించారు.మాజీ సర్పంచ్ ఖండవల్లి మణిరాజు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా విశ్రాంతి భవనం అసంపూర్తిగా నిలిచిందన్నారు. కమ్యూనిటీ హాల్ గా వినియోగించుకునేందుకు సహకరించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఎంపీపీ వెంకటలక్ష్మిలకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్పీటీసీ కట్టుబోయిన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ సోదరులు విరాళాలు సేకరించి కమ్యూనిటీ హాల్ బేస్మెంట్ వేశారన్నారు. దీనిని పూర్తి చేసేందుకు మండల పరిషత్ నిధులు రూ.3లక్షలు కేటాయించిన ఎంపీపీ వెంకటలక్ష్మీ,తాజా మాజీ సర్పంచ్ మణిరాజు, లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పరమానందయ్య చౌదరి, హనుమంతు,సత్యనారాయణ, కుదుళ్ళ శ్రీనివాస్,కాంట్రాక్టర్ మట్టా సత్యనారాయణ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో భజన కార్యక్రమం





**మచిలీపట్నం ఆగస్టు 26(మీ వార్త ప్రతినిధి)** విశ్వ హిందూ పరిషత్ సహకారంతో సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం రాత్రి 7 గంటలకు భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 29 మంది మహిళలు పాల్గొని భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం గారి సూచనల మేరకు, అయ్యప్ప పూజారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భక్తి, ఆధ్యాత్మిక చైతన్యం మరియు మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించే విధంగా కార్యక్రమం సాగింది.ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణ జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ గారు అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించారు. అనంతరం మహిళల కోసం నిర్వహించిన లక్కీ డిప్‌లో విజేతగా నిలిచిన శ్రీమతి విజయలక్ష్మి గారికి నూతన వస్త్రాలను బహూకరించారు.ఆలయాన్ని ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రంగా తీర్చిదిద్దుతూ, మహిళలు మరియు కుటుంబాలను భక్తి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా ధార్మిక, సామాజిక ఐక్యతను బలోపేతం చేయడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# తాగునీటి భూములను టీడీపీకి కేటాయించడం ప్రజా ద్రోహమే



**అమలాపురం, ఆగస్టు 26 ( మీ వార్త విలేఖరి )** పట్టణ ప్రజల భవిష్యత్ తాగునీటి అవసరాల కోసం గతంలో మున్సిపాలిటీ కొనుగోలు చేసిన విలువైన స్థలాన్ని, అధికార టీడీపీ కార్యాలయానికి దీర్ఘకాలిక లీజుకు ఇచ్చేందుకు మున్సిపల్ కమిషనర్ తీసుకున్న నిర్ణయం పట్ల వీసీకె పార్టీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొంతు రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్కడ మిగులు స్థలాన్ని ఉపయోగించడం లేదు అని అని ఇవ్వడం వలనపార్టీ ఆఫీసుకు భూమికి ఎటాయించడం జరిగిందని అన్నారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .?తాగునీటి భూమిపై కమిషనర్ మిగులు స్థలాన్ని ఉపయోగించడం లేదు"అని ఎలా చెబుతారని ప్రశ్నించారు. గతంలో ప్రజల తాగునీటి అవసరాల కోసం మున్సిపాలిటీ స్వయంగా కొనుగోలు చేసిన భూమిని, ఇప్పుడు "మిగులు భూమి"గా వర్గీకరిస్తూ .. ప్రజల నిధులతో కొన్న ఆస్తిని ఒక రాజకీయ పార్టీకి ధారాదత్తం చేయడం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడమే నని ఆయన అన్నారు. ఒక ప్రక్క ?జిల్లా ఆఫీసులకు స్థలాలు లేవు.. పార్టీ ఆఫీస్‌కు ఏకంగా 2 ఎకరాలా? డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడి ఇన్ని ఏళ్లవుతున్నా, ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలు నిర్మణాలకు భూములు కేటాయించలేదని విమర్శించారు.

# నూతన రోడ్లు శంకుస్థాపనకు పాల్గొన్న -ఎమ్మెల్యే దేవా వర ప్రసాద్‌లి





**రాజోలు ఆగస్టు 26 (మీ వార్త విలేఖరి ఐ రవి).** కడలి శివారు తూర్పు పొలం నుండి చెన్నడం పోలేరమ్మపేట వరకు 1. 20 కోట్లతో ఋంఎఱ నిధులతో రెండు గ్రామాలను కలుపుతూ నిర్మించే లింకు రోడ్డుకు శంకుస్థాపన చేసిన గౌరవ రాజోలు శాసనసభ్యులు శ్రీ దేవ వరప్రసాద్ . ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ చైర్మన్ శ్రీ నామన రాంబాబు, రాజోలు ఎంపీపీ శ్రీమతి కడలి శ్రీ దుర్గ, రాజోలు ూవీజ వైస్ చైర్మన్ సూరిశెట్టి శ్రీనివాస్, చాగంటి స్వామి ,అనుసూరి పురుషోత్తం, కుంపట్ల బాబ్జి ,బొలిశెట్టి మాధవ, యాలంగి బాబూజీ ,పెదపూడి ఆనంద్, ఊళ్లూరి శ్రీను, యలంగి వరప్రసాద్, బడుగు శ్రీనివాస్, బడుగు శ్రీనివాస్ బాబు, పెదపూడి చంటిబాబు, మూసుకుడి దాస్, పెదపూడి నరసింహ మూర్తి, పెదపూడి నానీబాబు పెదపూడి కిరణ్ మొమ్మిడివరపు ప్రసాద్ కోరికొండ ప్రసాద్ బత్తుల శ్రీనివాస్ కోట లక్ష్మణ్ రావు ఎలుమార్తి రాము కాండ్రేకుల లక్ష్మణ్ రావు బత్తుల శ్రీనుబాబు పెదపూడి రమేష్ మామిడిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు తాగునీటి అవస్థలు పడకుండా ముమ్మర పనులు..



**తల్లాడ మీ వార్త ప్రతినిధి ఆగస్టు 26** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారని, వాటిని దృష్టిలో ఉంచుకొని దగ్గరుండి ముమ్మరంగా పనులు చేస్తున్నట్లు తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో తాగునీటి పైప్ లైన్ లకు ఆయన దగ్గరుండి సిబ్బందితో మరమ్మతు పనులు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని వాటిని గుర్తించి వేగంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పంచాయతీలో ఇప్పటికే పారిశుద్ధ్య కార్యక్రమాలు మెరుగుపరుస్తున్నట్లు వివరించారు. బ్లీచింగ్ చల్లటంతో పాటు మురికి నీరు నిల్వ ఉండకుండా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు.

# వెలుగు సీ.సీల సమస్యల పరిష్కారానికి కిడారి శ్రావణ్ కుమార్‌కు వినతి.



**అనంతగిరి/ పాడేరు,ఆగస్టు 26 ( మీ వార్త )** వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ల (సీ.సీల) దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వెలుగు సిబ్బంది రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులోని జీసీసీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది.తాము ఎన్నో ఏళ్లుగా వెలుగులో విధులు నిర్వహిస్తున్నప్పటికీ,ఇప్పటి వరకు సెర్ప్ హెచ్ఆర్ పాలసీని అమలు చేయలేదని సిబ్బంది ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.తమ సర్వీసును పరిగణనలోకి తీసుకుని 'నెట్ ఆఫ్ డేట్'ను మార్చడంతో పాటు,సర్వీస్ సీనియారిటీ ఆధారంగా ప్రమోషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు చైర్మన్‌ను కోరారు.వెలుగు సిబ్బంది సమస్యలను సావధానంగా విన్న కిడారి శ్రావణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే వెలుగు కార్యక్రమం ఏర్పడిందని గుర్తు చేస్తూ,సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెలుగు సీ.సీలు ఆనంద్,త్రినాథ్,మణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

స్పందించని అధికారులు



**జంగారెడ్డిగూడెం, ఆగస్టు 26 ( మీ వార్త ప్రతినిధి ):** మండల పరిధిలోని వేగవరం గ్రామం మెయిన్ సెంటర్లో జాతీయ రహదారి పక్కన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రహదారి పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోందని వారు చెబుతున్నారు. రహదారికి సమీపంలో ఉండటంతో వాహనాలు అదుపుతప్పినా, ప్రమాదాలు జరిగినా విద్యుత్ పరికరాలకు వాహనాలు ఢీకొనే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రహదారి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ఈ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి, అవసరమైతే మరో సురక్షిత ప్రదేశానికి మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మహిళా బాస్కెట్‌బాల్ పోటీలను వీక్షించిన...

ఏపి స్పోర్ట్స్ డైరెక్టర్లు కొవ్వాసు జగదీశ్వరి, రవీంద్రనాథ్



**పోలవరం మీ వార్త ఆగస్టు 26** అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా మహిళా బాస్కెట్‌బాల్ పోటీలను శాప్ డైరెక్టర్లు కొవ్వాసు జగదీశ్వరి, రవీంద్రనాథ్ వీక్షించారు. అంతరం ఆమె మాట్లాడుతూ... ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రతిభను, ఆటలో వారి నైపుణ్యాన్ని, పట్టుదలను వారు ఆసక్తిగా పరిశీలించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్న మహిళా క్రీడాకారులను అభినందిస్తూ, క్రీడల్లో గెలుపోటముల కంటే క్రమశిక్షణ, నిరంతర సాధన, క్రీడాస్ఫూర్తి ఎంతో ముఖ్యమని తెలిపారు.మహిళా క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. మరావతి ఛాంపియన్షిప్ ద్వారా క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మంచి వేదిక లభిస్తోందని తెలిపారు.

# ప్రతిఒక్కరూ మదర్ తెరిస్సాను స్ఫూర్తిగా తీసుకోవాలి..



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.** 26.8.2026 అన్నారుగూడెం ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ).. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్నా.. అన్న సూక్తితో సమాజంలో ఎంతోమంది అనాథలకు అండగా నిలిచిన మదర్ తెరిసాను ప్రతిఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సీనియర్ నాయకులు, తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామ ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) అన్నారు. బుధవారం మదర్ తెరిసా హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకులు ఫణి కుమార్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జయంతి సందర్భంగా తల్లాడలో ఆమె విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తొలుత ఆమె విగ్రహానికి తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా మదర్ తెరిసా పని చేశారని గుర్తు చేశారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని వెనకబడిన వర్గాలకు సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గత కొన్నేళు ్లగా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న నిర్వాహకులు ఫణి కుమార్ ను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దుగ్గిదేవర అజయ్ కుమార్, గుడిపల్లి నారాయణ, నాయకులు పొన్నం కృష్ణయ్య, మోకర ప్రసాద్, గుమ్మా నరేష్, బోనాసి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి డీవీకే గీతామణి రూ. 5 లక్షలు విరాళం



**తాడేపల్లిగూడెం ఆగస్టు 26 (మీ వార్త ప్రతినిధి)** పేద విద్యార్థులు సైతం మెరుగైన సదుపాయాలతో కూడిన విద్యను అభ్యసించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ-ఫోర్ విధానంలో భాగంగా తాడేపల్లిగూడెం పట్టణంలో దాతల సహకారంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దాతల సహకారంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మిస్తున్న విషయం విదితమే.కీర్తిశేషులు దింటకుర్తి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్ధం వారి సతీమణి డివికే గీతామణి ఎమ్మెల్యే బొలిశెట్టి సారద్యంలో నిర్మిస్తున్న జూనియర్ కళాశాలలో తన భర్త పేరిట గుర్తింపుగా ఒక తరగతి గదినైనా నిర్మించాలని బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో రూ. 5 లక్షలు విరాళంగా అందజేశారు.విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కొరకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా డివికే గీతామణి ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, బిజెపి నాయకులు నరిసే సోమేశ్వరరావు, జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మోదీ మాస్టర్ స్ట్రోక్!

భారత రాజకీయ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేసే కీలకమైన 'జమిలి ఎన్నికల' విధానంపై మరోమారు చర్చ మొదలైంది. 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటే తమ సర్కారు అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలు, యూటీల శాసన సభ ఎన్నికలను కలిపి నిర్వహించడానికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నది. భారత ఎన్నికల వ్యవస్థలో పెద్ద మార్పు తీసుకురావాలనే ప్రయత్నం కొన్ని నెలలుగా కొనసాగుతోంది. లోక్‌సభ, విధానసభల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే 'వన్ నేషన్?వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) చర్చలు తీవ్రమవుతున్నాయి. కమిటీ ఛైర్మన్ పీపీ చౌదరి ఇటీవలి అప్‌డేట్‌లో స్టేక్‌హోల్డర్లలో అధిక శాతం మద్దతు ఉందని, 2034కు బదులు 2029లోనే అమలు చేయవచ్చని సూచించారు. ఇదే ఇప్పుడు చర్చనీయాంశం అయింది.జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి ప్రకారం, ఇప్పటివరకు సంప్రదించిన సివిల్ సొసైటీ, నిపుణులు, వివిధ సంస్థల్లో సుమారు 99 శాతం మంది జమిలి ఎన్నికలకు అనుకూలంగా మాట్లాడారు. కమిటీ పలు రాష్ట్రాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది. రాజ్యాంగ సవరణ 2028లోగా పూర్తయితే, 2029 లోక్‌సభ ఎన్నికలతోపాటు కొన్ని విధానసభలను కలిపి నిర్వహించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల సమ్మతి కీలకం. కొన్ని రాష్ట్రాలు తమ అసెంబ్లీలను ముందస్తుగా రద్దు చేసి చక్రం సరిపోల్చుకుంటే మరింత సులభమవుతుంది. దేశంలోని 17 రాష్ట్రాల్లో బీజేపీ సొంతంగా అధికారంలో ఉన్నది. మరో ఐదు రాష్ట్రాల్లో బీజేపీ మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నాయి. అలా మొత్తంగా 22 రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలే ఉన్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలు జరుగడానికి ముందే ఎన్డీయే పాలిత 11 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటే మరో నాలుగు ఎన్డీయే రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మిగతా ఏడు ఎన్డీయేపాలిత రాష్ట్రాల ఎన్నికలు 2030-31 మధ్య జరుగనున్నాయి. దీంతో జమిలి ఎన్నికల కోసం తమ రాష్ట్రాల్లోని ప్రభుత్వాల పాలనను వెనక్కి కానీ ముందుకు కానీ జరుపుకునేందుకు పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చని ఎన్డీయే సర్కారు భావిస్తున్నది.2029లో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, సిక్కిం, హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో 'జమిలి' ప్రక్రియకు పెద్దగా ఇబ్బందులు ఎదురు కావడం లేదు. అయితే 2028లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, త్రిపుర, తెలంగాణ, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం అసెంబ్లీల గడువు ముగుస్తున్నది. జమిలి ఎన్నికల కోసం ఆయా అసెంబ్లీల కాలాన్ని 5 నెలల నుంచి ఏడాది వరకు పొడిగించాల్సి ఉంటుంది.ఇక బీహార్, ఢిల్లీ, తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీల గడువు 2030-31లో ముగియనున్నది. వాటి గడువును ఒకటి నుంచి రెండేండ్లు తగ్గించాల్సి వస్తుంది. అయితే, ఇంతటి భారీ సంస్కరణకు పార్లమెంట్ శాసనపరమైన మార్పులు చేయడంతో పాటు విస్తృత రాజకీయ ఏకాభిప్రాయం అవసరమవుతుంది. ఈ ప్రతిపాదనను జార్ఖండ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న విపక్ష ప్రభుత్వాలు పెద్దయెత్తున వ్యతిరేకించే అవకాశం ఉన్నది. ఈ క్రమంలోనే తొలుత తాము అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో జమిలి ప్రక్రియను కొనసాగించడానికి ఎన్డీయే ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయిగతంలో 2034ని లక్ష్యంగా చెప్పినా, ఇప్పుడు ముందుకు తీసుకురావాలనే ఆలోచన బలపడుతోంది. ఇది రెండు దశల్లో అమలు కావచ్చు. సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు పి. చిదంబరం, ప్రియాంకా గాంధీ వాద్రా, సాగరికా ఘోష్, సుప్రియా సూలే తదితరులు పాల్గొన్నారు. చిదంబరం బలంగా వ్యతిరేకించారు. ప్రస్తుత రూపంలోని ప్రతిపాదన రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని దెబ్బతీస్తుందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని వాదించారు. ఎన్నికైన అసెంబ్లీల పదవీకాలాన్ని తగ్గించడం సమస్యాత్మకమని అభిప్రాయపడ్డారు. మరోవైపు పద్మ అవార్డు గ్రహీతలు, కొన్ని పాలసీ గ్రూపులు జాతీయ ప్రయోజనంగా చూశారు. అయితే తగిన రక్షణలు, స్పష్టమైన నిబంధనలు అవసరమని సూచించారు. ఎన్నికల కమిషన్‌కు అధిక అధికారాలు రాకుండా జాగ్రత్తలు కావాలని కూడా అభిప్రాయాలు వచ్చాయి.మద్దతుదారులు పదేపదే ఎన్నికల వల్ల జరిగే ఆర్థిక నష్టం, అభివృద్ధి పనుల్లో అంతరాయం, మోడల్ కోడ్ వల్ల పాలనా స్తబ్దతను ఎత్తి చూపుతున్నారు. జమిలి ఎన్నికలు ఖర్చు తగ్గించి, పాలనకు స్థిరత్వం ఇస్తాయని వాదిస్తున్నారు. ఇక వ్యతిరేకులు ఫెడరల్ వ్యవస్థ బలహీనపడే ప్రమాదం, ప్రాంతీయ సమస్యలు జాతీయ అంశాల్లో కలిసిపోయే అవకాశం, చిన్న పార్టీలపై ప్రభావం లాంటి వాటిని లెక్కపెడుతున్నారు.జేపీసీ నివేదిక శీతాకాల సమావేశం వరకు వాయిదా పడింది. రాజకీయ సమ్మతి ఏర్పడితే 2029లో పాక్షికంగా అయినా అమలు సాధ్యమే. లేకపోతే 2034 వైపు వెళ్తుంది. ఈ ప్రతిపాదన భారత ప్రజాస్వామ్య పనితీరును పునర్నిర్మించే ప్రయత్నం. సమ్మతి, రాజ్యాంగ రక్షణలు, రాష్ట్రాల సహకారం లేకుండా ముందుకు సాగడం కష్టం. భవిష్యత్ దిశను నిర్ణయించేది పార్లమెంట్ చర్చలు, రాజకీయ సంకల్పమే.కుల గణన విధానంపై విశ్లేషకులు, కార్యకర్తలు, రాజకీయ నేతలతో 'స్క్రోల్' సంస్థ మాట్లాడినప్పుడు పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. వారిలో అధికశాతం మంది కులాలను లెక్కించేందుకు ఎన్నుకున్న పద్ధతి లోపభూయిష్టమని అన్నారు. ఇటీవల బీహార్, తెలంగాణ తదితర రాష్ట్రాలు కులగణన నిర్వహించినప్పుడు 2011 మోడల్‌కు కట్టుబడి ఉండాలనే మోదీ ప్రభుత్వ నిర్ణయాన్ని వారు ప్రశ్నించారు. జనాభా లెక్కల్లో సేకరించే కుల డేటా నిరుపయోగంగా మారుతుందని కొందరు విమర్శకులు వాదించారు. 2021 సెప్టెంబర్ 21న మోదీ ప్రభుత్వం కుల గణన పిటిషన్‌ను తిరస్కరిస్తూ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అఫిడవిట్‌లోని 12(డి) పేరాలో '2011 జనాభా లెక్కల నిర్వహణకు ముందు కులాల రిజిస్ట్రీ ఏదీ సిద్ధం చేయలేదు' అని ఉంది. కాగా కులగణన కోసం ఎన్యూమరేటర్లు మొదట ప్రజలను షెడ్యూల్ కులాలు(ఎస్సీ) లేదా షెడ్యూల్ తెగలకు(ఎస్టీ) చెందినవారా కాదా అని అడుగుతారు. ఈ సమయంలో ప్రజలు తమ కులాన్ని ప్రకటించడానికి ఇష్టపడటం లేదని చెప్పే అవకాశం కూడా ఉందని 'ది హిందూ' పేర్కొంది. కాగా కులంపై పరిమితులు లేని ప్రశ్నలు ఉండటం వలన వైవిధ్యంతో కూడిన సమాధానాలు వస్తాయని ఇది అర్థవంతమైన విశ్లేషణను అందించదని విమర్శకులు వాదిస్తున్నారు. 2001 నుంచి జనాభా లెక్కల్లో కులం లెక్కింపుపై వాదన చేస్తున్న సామాజిక శాస్త్రవేత్త సతీశ్ దేశ్ పాండే దీనిని ప్రణాళికాబద్ధమైన వైఫల్యం అని పేర్కొన్నారు. కులం గురించి పలు ప్రశ్నలు అడగడం వల్ల ఒకే సమాజానికి చెందిన వారు వేర్వేరు కులాల పేర్లతో తమను తాము గుర్తించుకునే అవకాశం ఉంది

## మన ధాబా రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు.



**జీలుగు మిల్లి(. మీ వార్త ప్రతినిధి)** స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు హోటల్ వ్యాపారాన్ని ఎంచుకోవడం శుభ పరిణామం అని మన దాబా మన రెస్టారెంట్ ఏర్పాటు చేసిన కొప్పుల శ్రీకాంత్ వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని కోరుకున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని పోలవరం నిర్వాసిత గ్రామం టేకూరు వద్ద జాతీయ రహదారి పక్కన నూతనంగా మన దాబా మన రెస్టారెంట్ ను బుధవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బండారు అనిల్. కుంజా రమేష్. ఎంపీటీసీ నాలి శ్రీను. రూప సత్యనారాయణ. రాయి సుబ్బారావు. నేలటూరి మోహన్. టి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేమన రెడ్డి సేవలు చిరస్మరణీయం

వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ విజయరాజు



**లింగపాలెం, ఆగస్టు 26 (మీ వార్త ప్రతినిధి )** వైసీపీ సీనియర్ నాయకులు కపర్రెడ్డి వేమన రెడ్డి సేవలు చిరస్మరణీయమని నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ కంభం విజయరాజు అన్నారు. బుధవారం వేమన రెడ్డి సంస్మరణ సభలో అయన పాల్గొని వేమన రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, లింగపాలెం మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అరట్లకోటలో వైభవంగా అమ్మవారి కళశాల ఊరేగింపు,,



**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,ఆగస్టు 26 :** మండలంలోని అరట్లకోటలో శ్రీ ఓరుగుంటాలమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం అమ్మవారి కళశాల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని రామాలయం వద్ద నుంచి శ్రీ ఓరుగుంటాలమ్మ తల్లి ఆలయం వరకు మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో కలశాలు ధరించి ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ ఓరుగుంటాలమ్మ తల్లి మాలధారణ ధరించిన భక్తులు ఆధ్వర్యంలో ఈ కలశాల ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో తొలిసారిగా ఇంత భారీ స్థాయిలో కలశాల ఊరేగింపు నిర్వహించడంతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## గూడూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**గూడూరు ఆగస్టు 26(మీ వార్త ప్రతినిధి)** మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీఓ పీ. శైలజ కుమారి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల ప్రచురణకు సంబంధించి అభ్యంతరాలు, సూచనలను స్వీకరించే అంశంపై సమావేశంలో చర్చించారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వివరాలను అధికారులు పార్టీల ప్రతినిధులకు వివరించారు. అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు.సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తాం.

--కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండి విజయభాస్కర్ .




**జీలుగుమిల్లి,( మీ వార్త ప్రతినిధి)** గ్రామపంచాయతీ ఎన్నికలలో అన్ని స్థానాల్లో పోటీ చేసి గెలుపొందుతాం అని కాంగ్రెస్ పార్టీ పోలవరం నియోజకవర్గం ఇన్చార్జి బండి విజయభాస్కర్ దీమవ్యక్తం చేశారు. బుధవారం జీలుగుమిల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులను ఎన్నిక కు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు అధ్యక్షతన జరిగింది. దీనిని పురస్కరించుకొని నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీలుగుమిల్లి మండల అధ్యక్షులుగా సున్నం రామారావును నియమించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బండి విజయభాస్కర్ మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో రాష్ట్రంలోనూ దేశంలోనూ కాంగ్రెస్ పార్టీకి విశేష ఆదరణ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. మండలంలో 50 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ఆదర్శంగా తీసుకుని కాంగ్రెస్ పార్టీలోకి యువత అధికంగా చేరుతున్నట్లు పేర్కొన్నారు. దేశంలో సంక్షేమం అభివృద్ధి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో జరిగే అన్ని ఎన్నికలలో అన్ని స్థానాల్లో తమ అభ్యర్థులు పోటీ చేస్తారని గెలుపొందుతారని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధ్యక్షులు నరసింహారావు, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం, పోలవరం మండల అధ్యక్షులు చిడిపి కుటుంబరావు, సున్నం రామారావు, గుత్తల సత్యనారాయణ, ముచ్చిక సీత, మాజీ సర్పంచులు కుంజా ముత్యాలరావు, కుంజ కుమారి, మడకం నాగరాజు, బొమ్మిరెడ్డి శివరాం రెడ్డి, తాడేపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## లైన్ ఫెమినా క్లబ్ ఆధ్వర్యంలో మదర్ థెరీసా జయంతి కార్యక్రమాలు.



**తాడేపల్లిగూడెం ఆగస్టు 26 (మీ వార్త ప్రతినిధి)** లయన్స్ ఫెమినా క్లబ్ వారి ఆధ్వర్యంలో మదర్ తెరిసా జయంతి సందర్భంగా తాడేపల్లిగూడెం లోని పట్టణ పోలీసు స్టేషన్ వద్ద గల మదర్ థెరీసా విగ్రహానికి జోన్ చైర్ పర్సన్ నూకల భారతి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం పడాలలోని సదానంద అవధూత సచ్చిదానంద ఆశ్రమం లోని గోశాలలో గోవులకు మా లైన్ అనిత అగర్వాల్ మరియు మదన్ అగర్వాల్ దంపతుల మనవరాలైన దశ్విక అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా గోశాలలోని గోవులకు నాలుగు బస్తాలు గోదానం ఇవ్వడం జరిగింది. ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నున్న శ్రీ నాగలక్ష్మి మాట్లాడుతూ మదర్ తెరిసా చేసిన సేవలు గురించి ఆవిడకి వచ్చిన నోబెల్ శాంతి బహుమతి మొదలైన అవార్డుల గురించి తెలియజేసి కొనియాడడం జరిగింది. జోన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా మదర్ తెరిసా జయంతి ఉత్సవాలు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులకు కూడా పాల్గొనడం జరిగింది.

## బోడపాడు శివాలయంకు ఇన్వర్టర్ అందజేసిన మట్టా సత్యనారాయణ కుటుంబ సభ్యులు




**పెంటపాడు ఆగస్టు 26 (మీ వార్త ప్రతినిధి)** మండలంలోని బోడపాడు గ్రామానికి చెందిన జనసేన నాయకులు మట్టా సత్యనారాయణ సతీమణి బోడపాడు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు మట్టా చక్రమ్మ జ్ఞాపకార్థం వారి కుమార్తె రాయి ధనలక్ష్మి,అల్లుడు బ్రహ్మయ్యలు బుధవారం బోడపాడు లోని శ్రీ రామలింగేశ్వర స్వామి శివాలయం నకు ఇన్వర్టర్, బ్యాటరీ ని మట్టా సత్యనారాయణ చేతుల మీదుగా ఆలయ అర్చకులు మద్దిరాల వెంకట శివ శర్మకు అందజేశారు.విద్యుత్ లేని సమయంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ ఇన్వర్టర్ ద్వారా నిరంతరం విద్యుత్ సౌకర్యం లభిస్తుందని ఇందుకు సహకరించిన మట్టా సత్యనారాయణ, రాయి ధనలక్ష్మి, బ్రహ్మయ్య ల కుటుంబాలకు అర్చకులు ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం

జనసేన నాయకుడు గుల్లంపూడి ఆనంద్

**గోకవరం, ఆగస్టు 26 ( మీ వార్త విలేఖరి ):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భాగస్వామ్యంతో కామరాజుపేట గ్రామ పంచాయతీలో జనసేన పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని జనసేన నాయకుడు గుల్లంపూడి ఆనంద్ తెలిపారు.ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్య పార్టీగా జనసేనకు కామరాజుపేట పంచాయతీలో అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలు, జనసేన శ్రేణులు, పలువురు ప్రతిపక్ష నాయకులు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.
కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ఆశీస్సులతో, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, డీసీసీ చైర్మన్ తుమ్మల బాబు సహకారంతో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను బరిలోకి దించేందుకు కృషి చేస్తామని అయన వెల్లడించారు. ఏ రిజర్వేషన్ వచ్చినా పోటీ చేసేందుకు జనసేన సిద్ధంగా ఉందన్నారు.
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా గడిచినా కామరాజుపేట గ్రామ పంచాయతీలో జనసేన పార్టీకి తగిన రాజకీయ అవకాశం లభించలేదని ఆయన పేర్కొన్నారు . ఈ నేపథ్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ అధ్యక్ష పదవితో పాటు రెండో వార్డు ఎంపీటీసీ స్థానంలో కూడా జనసేన అభ్యర్థులకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కోరుతున్నామని తెలిపారు.
2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గా పోటీ చేసిన అయన కు కామరాజుపేట నుంచి జనసేన యువ నాయకులు, వీర మహిళలు కార్యకర్తలు అద్భుతం గా పనిచేశారని ఆనంద్ పేర్కొన్నారు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఈ పంచాయతీ లో ఎన్డీఏ కూటమికి సుమారు 1,600కుపైగా ఓట్ల మెజార్టీ రావడంలో జనసేన యువ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని ఆయన తెలిపారు.
ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జనసేన యువ నాయకత్వానికి రాజకీయ అవకాశం కల్పించేలా సహకరించాలని ఆనంద్ విజ్ఞప్తి చేశారు.
అదేవిధంగా ఇదే అంశాన్ని ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, జిల్లా పార్టీ అధ్యక్షుడు తుమ్మల బాబు, జగ్గంపేట ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కామరాజుపేట పంచాయతీలో



జనసేనకు అవకాశం దక్కేలా ఎన్డీఏ కూటమి తరపున తగిన బాధ్యత తీసుకుంటామని వారు హామీ ఇచ్చారని ఆనంద్ వెల్లడించారు. కామరాజుపేట గ్రామ ప్రజలు, జనసేన మద్దతుదారులు, ఎన్డీఏ కూటమి నాయకులు తమకు సహాయ సహకారాలు అందించాలని గుల్లంపూడి ఆనంద్ కోరారు.

# రాజానగరంనియోజకవర్గంలో క్లస్టర్-4 ఇంచార్జ్ అడపా వీరబాబుకి ప్రత్యేక గుర్తింపు

పూలదండలువేసిసాల్వాలతో సత్కరించిన బొడ్డు

**కోరుకొండ ఆగస్టు 26 (మీ వార్తప్రతినిధి)**
తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో ఇంటింటికి తిరిగి రెండేళ్ల నమ్మకం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాన్ని నూరు శాతం పూర్తి చేసిన క్లస్టర్ ఫోర్ ఇంచార్జ్ అడపావీరబాబుకు బొడ్డు వెంకటరమణ చౌదరి అభినందనలుతెలియజేశారు.బుధవారంబూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాజానగరం నియోజకవర్గంలోని పది క్లస్టర్లలో పార్టీ కార్యక్రమాలనుసమర్థవంతంగా నిర్వహిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని రాజమహేంద్రవరం రుడా చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి పిలుపునిచ్చారు. బూరుగుపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, ఉత్తమ పనితీరు కనబరిచిన నాయకులు, కార్యకర్తలను ఆయన అభినందించి పూలమాలలు వేసి సాల్వాలతో సత్కరించారు.
రాజానగరం నియోజకవర్గ పరిధిలోని పది క్లస్టర్లలో పార్టీ కార్యక్రమాల అమలు, సభ్యత్వనమోదు,కార్యకర్తల సమన్వయం తదితర అంశాల్లోపురోగతినిపరిశీలించారు.
ఈ సందర్భంగా క్లస్టర్-4ను నూరు శాతం పూర్తి చేసి దళపతిగా నిలిచిన అడపా వీరబాబును, క్లస్టర్ ఇన్చార్జిలను భూతి ఇంచార్జ్ను, కో క్లస్టర్ ఇన్చార్జిని బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రత్యేకంగాఅభినందించారు.క్లస్టర్-4లో పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు వీరబాబు చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.



పార్టీ కోసం నిరంతరం శ్రమించే నాయకులు, కార్యకర్తల కృషి వల్లే పార్టీ మరింత బలోపేతం అవుతుందని బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. ప్రతి క్లస్టర్‌లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేసి నూరు శాతం లక్ష్యాలను సాధించాలని సూచించారు. కష్టపడిపనిచేసేవారికిగుర్తింపుకార్యకర్తలే పార్టీకి బలమని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో వారి పాత్ర ఎంతో కీలకమని బొడ్డు వెంకటరమణ చౌదరి పేర్కొన్నారు. అలాగే పలువురు నాయకులు మాట్లాడితూ..ఇదే విధంగా మిగిలిన క్లస్టర్లలోనూ ఈ వారం రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టిడిపి జిల్లా పరిశీలకులు సూరిబాబురాజు, సీనియర్ నాయకులు తనకాల నాగేశ్వరరావు, కంటే కేశవరావు, మళ్ళ అప్పల నరసారావు, బుద్ధ బాబు జి, మద్దాల రమణ,ముంద్రు గాంధీ, బండి ప్రసాద్, పుప్పాల వెంకటరత్నం, రాయుడు





వెంకట రామారావు, కో క్లస్టర్ ఇంచార్జ్ పొలిమేర శివ రామకృష్ణ, రాయపాటి ధర్మేష్, అడపా సత్యనారాయణ, అడపా శివ, డీకెళ్ళి అభిలాష్, రావిపాటి పెద్ద, మద్దాల కృష్ణ, రావిపాటి రత్నాజీ,క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11 విమానాశ్రయాల అభివృద్ధికి పీపీపీ

**న్యూఢిల్లీ :** దేశంలో విమాన ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న సంగతి తెలిసిందే. అందుబాటు ధరల్లో ప్రయాణాలు చేసే అవకాశం కల్పించడం, పెరుగుతున్న ఆదాయం, బిజీ షెడ్యూల్స్ ఏదైనా కారణం కావొచ్చు కాలం గడుస్తున్న కొద్దీ విమానాశ్రయాల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలోనే పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా విమానాశ్రయాల్లో మౌలిక వసతుల్ని మరింత అభివృద్ధి చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా తిరుపతి, వారణాసి సహా మొత్తం 11 విమానాశ్రయాల్ని ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రతిపాదన సిద్ధమైంది. ఆగస్ట్ 4న జరిగిన పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనకు సూత్రప్రాయంగా ఆమోదం లభించింది. సుమారు 50 ఏళ్ల రాయితీ కాలానికి ప్రైవేట్ ఆపరేటర్లకు ఈ ఎయిర్‌పోర్టుల్ని అప్పగించాలని కేంద్రం యోచిస్తోంది.ప్రభుత్వ అంచనాల ప్రకారం ఈ 11 విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణ కోసం ప్రైవేట్ సంస్థలు దాదాపు రూ. 8622 కోట్ల మేర పెట్టుబడుల్ని పెట్టాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఈ విమానాశ్రయాల్ని మొత్తం 5 బండిల్స్‌గా విభజించి, ప్రతి బండిల్‌ను ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించనున్నారు. దీంట్లో భువనేశ్వర్- హుబ్బళ్లి బండిల్‌కు అన్నింటికంటే ఎక్కువగా రూ. 2725 కోట్ల పెట్టుబడి అవసరమవుతుందని అంచనా. వారణాసి- గయా- కుషీనగర్ బండిల్‌కు రూ. 2467 కోట్లు, రాయ్‌పూర్- ఔరంగాబాద్‌కు రూ. 1496 కోట్ల పెట్టుబడి పడుతుందని తెలుస్తోంది. ఇక తిరుపతి- తిరుచిరాపల్లి ఒక బండిల్‌లో ఉండగా వీటి విస్తరణకు రూ. 1411 కోట్లు పడుతుందని అంచనా వేస్తున్నారు. చివరగా అమృత్‌సర్- కాంగ్రా బండిల్‌కు రూ. 523 కోట్ల పెట్టుబడి అవసరమవుతుంది. ఈ విధానంలో పెద్ద విమానాశ్రయాల్ని చిన్న ఎయిర్‌పోర్ట్స్‌తో కలిపి ఒక బండిల్‌గా రూపొందిస్తున్నారు.విమానాశ్రయాల నిర్వహణ మొత్తం కొద్ది సంస్థల చేతుల్లోనే ఉండకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు



తీసుకుంటోంది. ఒకే బిడ్డర్‌కు ఎన్ని విమానాశ్రయ బండిల్స్ ఇవ్వాలనే అంశంలో పరిమితి విధించాలని నిర్ణయించింది. ఇక్కడ ఒకే సంస్థకు ఎక్కువ ప్రాజెక్టులు దక్కితే భారీగా అప్పులు చేయడం వల్ల ఎదురయ్యే ఆర్థిక సమస్యల్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటోంది. అయితే ఒకే సంస్థకు ఎన్ని బండిల్స్ ఇవ్వాలనే విధానంపై ఇంకా తుది నిర్ణయం మాత్రం తీసుకోలేదు. ప్రైవేట్ సంస్థలకు అప్పగించిన తర్వాత ఇప్పటికే ఆమోదం పొందిన మూలధన వ్యయంతో పాటు విమానాశ్రయాల సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన అదనపు పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది. గతంలో 2019లో కూడా విమానాశ్రయాల ప్రైవేటీకరణకు సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అప్పుడు 6 విమానాశ్రయాల్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు బిడ్డింగ్ నిర్వహించగా, అదానీ గ్రూప్ అన్ని విమానాశ్రయాల్ని దక్కించుకుంది. ఇదే సమయంలో ఇప్పుడు దేశీయ విమాన ప్రయాణానికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్, దిల్లీ విమానాశ్రయాల విస్తరణకు కూడా భారీ పెట్టుబడులు వస్తున్నాయి. హైదరాబాద్ విమానాశ్రయం

## శీను బాబు సమక్షంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జన్మదిన వేడుకలు.

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు పిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు సమక్షంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ ఆదివారా స్వామి ప్రాంగణంలో సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శీను బాబు సమక్షంలో కేక్ కట్ చేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ సయ్యద్ అన్వర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, అంబిలి శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్, కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ సోహెల్, జెమినీ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, లల్లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**కమాన్ పూర్** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థలో అమలులో ఉన్న ఎల్ 1, ఎల్ 2, విధానం కారణంగా ఓ.బి, అండర్ గ్రౌండ్ సివిల్ పనులలో, పరికరాల పని ముట్లలో నాణ్యత లోపాలు కనిపిస్తున్నాయని, ప్రస్తుత ఎల్ 1, ఎల్ 2, పూర్తిగా పునః సమీక్షించి, నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా అమలు చేయడం, సింగరేణి వ్యాప్తంగా ఒకరి క్వార్టర్ లో మరొకరు ఉంటున్నారని అన్ని క్వార్టర్లను క్రమబద్రికరించి ఎవరైతే క్వార్టర్లో ఉంటున్నారో వారికి పర్మనెంట్ చేయడం, ఐ ఈ డి లెక్కల ప్రకారం అడ్డలా లాంగ్వాల్ గనిలో అదనంగా ఉన్న ఎలక్ట్రిషన్, ఫిట్టర్ లను, ఘనంగా ఉన్న సిబ్బందిని అవసరానికి అనుగుణంగా ఓ సి పి 1, ఓసిపి-2 లకు బదిలీ చేయడం, సెంటినరీ కాలనీలో గల క్వార్టర్స్ నిర్మించి చాలా కాలం అవుతున్న కారణంగా తరచూ మరమ్మత్తులు అవుతున్నాయి కాబట్టి సివిల్ విభాగం కు తగినంత మాన్ పవర్ ను ఇచ్చి క్వార్టర్ల మరమ్మత్తులను సకాలంలో చేపట్టేలా చర్యలను తీసుకోవడం, ఓసిపి-1 ఎస్ అండ్ డి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ద్విచక్ర వాహన పార్కింగ్ కోసం షెడ్డు ను నిర్మించడం, ఆర్ జి త్రీ, ఏపీఏ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అర్జీ -2 ఏరియా లోనీ ఉద్యోగులతో సమానంగా క్వార్టర్స్ కౌన్సిలింగ్ లో అవకాశం కల్పించడం, ఇష్టం లేని పదోన్నతి వద్దని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని పదోన్నతి రద్దుచేసి వారిని యధా ప్రకారం వారి డెసిగ్నేషన్ లలో కొనసాగించడం, ఓసిపి-1 ఉత్పత్తి, రోజువారి కార్యకలా పాలకు అవసరమైన స్థాయిలో డోజర్ లను అందుబాటులో ఉంచడం, వర్షపు నీరు నిలవడం వల్ల సిహెచ్పీ కాంట గేట్ ప్రాజెక్ట్ ఆఫీస్ గేటు వరకు గల రహదారి, కాంపౌండ్ ఫెన్సింగ్ వెంబడి ఉన్న సైడ్ డ్రెయిన్ క్లియర్ చేయడం, వర్షపు నీరు సక్రమంగా వెళ్లి పోయేలా చర్యలు తీసుకోవడం, సెంటినరీ కాలనీలో కోతులు, వీధి కుక్కలు, పందుల బెడద విపరీతంగా పెరిగిందని కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి నియంత్రణకు తక్షణ, శాశ్వత చర్యలు తీసుకోవడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జి.తిరుపతి, కె.సాయికృష్ణ, ఎన్.శ్రీనివాస రావు, ఎస్వో టుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు కె.జనార్ధన్, జి.శంకర్, ఐ ఇ డిజిఎం బి.టి. మురళీకృష్ణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజినీర్ ప్రకాష్, సిహెచ్పి డిజియం జి.శ్రీనివాస్, ఐ టి డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో సన్మానం

**కమాన్ పూర్** ఆదివారహస్వామి జన్మదినోత్సవాలు భాగంగా నాలుగు రోజులపాటు స్వామి వారి వివిధ కార్యక్రమాలను దగ్గరుండి జరిపించి మరియు భక్తులకు ఎటువంటి లోటు లేకుండా కమాన్ పూర్ ఆదివారహ స్వామి గుడి కి ఒక వన్నె తెచ్చిన అర్చకులు శ్రీ వరప్రసాదాచార్యుల వారికి శ్రీ హనుమాన్ సేవా సమితి కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు చిత్రసత్యం , అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి జంగ పెల్లి అజయ్ మరియు కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, మెట్టు సాంబమూర్తి, పంజా సాయిరాం మల్యాల మహేష్, యూసుఫ్ లల్లు, కోలేటి సురేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇబ్బందులేని ప్రయాణం అందించాలి

**వనపర్తిలో రాపిడో సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి :** ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన, ఇబ్బందులేని ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలో నూతనంగా రాపిడో సేవలను బుధవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ప్రస్తుతం సుమారు 180 మంది రైడర్లతో రాపిడో సేవలను ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారువనపర్తి పట్టణంలో ప్రతిరోజూ దాదాపు 40 నుంచి 45 వేల




మంది ప్రజలు వివిధ అవసరాల కోసం ప్రయాణిస్తుంటారని, వారికి తక్కువ సమయంలో, సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.వనపర్తి పట్టణం రోజురోజుకూ విస్తరిస్తూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రవాణా సౌకర్యాలు కూడా మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.రానున్న రోజుల్లో రాపిడో సేవలను మరింత అభివృద్ధి చేసి, పట్టణంతో పాటు అవసరమైన ప్రాంతాలకు విస్తరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.అదేవిధంగా రాపిడో సేవలు నిర్వహించే సమయంలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అన్ని అనుమతులు మరియు అవసరమైన పత్రాలు కలిగి ఉండేలా చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సేవల నాణ్యత విషయంలో రాజీ పడకుండా ప్రజలకు విశ్వసనీయమైన రవాణా సదుపాయాన్ని అందించాలని అన్నారు.రాపిడో సేవల ప్రారంభంతో పట్టణ ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు లభించడం కూడా సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.యువత తమ నైపుణ్యాన్ని ఉపయోగించుకొని స్వయం ఉపాధి పొందుతూ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అనుగుణంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ప్రతి కార్యక్రమానికి తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు తెలిపారు.ప్రజలకు అవసరమైన రవాణా, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా భవిష్యత్తులో కూడా కృషి చేస్తామని ఆయన అన్నారు.వనపర్తి పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ౹ాఒఔ రమేష్, వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కౌన్సిలర్లు క్రాంతి, పరుశురాం, బి కృష్ణ , ఏర్పుల రవి, పాల రవి, రఘు , మైనార్టీ నాయకులు రహీం, వాక్ఫోర్డ్ సభ్యులు, రఫిక్ సలీం, ఖీం సభ్యులు జహంగీర్, సమీర్, మైనార్టీ నాయకులు వసీం ఇర్ఫాన్ జమీల్ ఆయుబ్ ఖాన్ కైసర్ తదితరులు పాల్గొన్నారు



# కెరీర్‌ను మలుపుతిప్పిన అవకాశం

ఒక్కోసారి మనం చేసే చిన్న ప్రయత్నాలే జీవితాన్ని కొత్త మార్గంలో నడిపిస్తాయి. తన సినీ ప్రయాణాన్ని కూడా ఓ చిన్న సంఘటనే మలుపుతిప్పిందని చెప్పింది కన్నడ భామ రుక్మిణి వసంత్. సినీరంగ ప్రవేశం చేసిన అనతికాలంలోనే ఈ సొగసరి అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఎదిగింది. ముఖ్యంగా 'కాంతార ఛాప్టర్-1' ఆమెకు పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్‌ని తీసుకొచ్చింది. తొలినాళ్లలో కన్నడంలో చేసిన 'సప్తసాగరదాచే ఎల్లో' (తెలుగులో 'సప్తసాగరాలు దాటి') చిత్రం కెరీర్‌కు బ్రేక్‌నిచ్చింది. తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమా ఛాన్స్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది రుక్మిణి వసంత్. ఈ సినిమా కాస్టింగ్ కాల్ ప్రకటన చూసి దర్శకుడికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ చేశానని, పెద్దగా ఆశలేవీ పెట్టుకోకుండా చేసిన చిన్న ప్రయత్నం తన కెరీర్‌ను మలుపుతిప్పుతుందని అస్సలు ఊహించలేదని తెలిపింది. 'ఇన్‌స్టాగ్రామ్ ద్వారా నేను పంపించిన మెసేజ్‌కు దర్శకుడు హేమంత్ రావు రిప్లై ఇచ్చారు. ఆ తర్వాత మెయిల్ ద్వారా నా రెస్యూమ్ పంపించాను. అలా పెద్దగా ప్రయత్నాలేవీ లేకుండానే సినిమాలో నాయికగా ఛాన్స్ దక్కింది. అందుకే ఆ సినిమా నాకెప్పుడూ ప్రత్యేకం' అని చెప్పింది రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది.




# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ డాయ్‌రా

కరీనాకపూర్, పృథ్వీరాజ్ సుకుమారన్ జంటగా నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'డాయ్‌రా'. మేఘనా గుల్జార్ దర్శకురాలు. ఈ నెల 31న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా బుధవారం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. యథార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భిన్న ధృవాల్లాంటి ఇద్దరు పోలీస్ ఆఫీసర్స్ ఓ కేసు పరిశోధనలో ఎదుర్కొన్న సవాళ్లు, నేరాన్ని వారిద్దరు చూసే దృష్టికోణం నేపథ్యంలో కథ ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందని, ఎమోషనల్ క్రైమ్ డ్రామాగా ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. జంగ్లీ పిక్చర్స్, డాక్టర్ జయంతిలాల్ గాడా పెన్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



# టైటిల్ తెలిసేది ఆరోజే!

అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై రూపొందుతున్న ఈచిత్రానికి రా కార్తీక్ దర్శకుడు. నిన్నేపెళ్లాడతా, ఆవిడా మా ఆవిడే చిత్రాల్లో నాగార్జునకు జోడీగా నటించిన టబూ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తుండటం విశేషం. నాగార్జున పుట్టినరోజైన ఆగస్ట్ 29న ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్టు బుధవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. అభిమానులు పండుగ చేసుకునేలా అద్భుతమైన టైటిల్‌ని ఈ సినిమాకు నిర్ణయించినట్టు వారు చెప్పారు. ఈ టైటిల్ గ్లింప్స్‌లోనే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు కూడా వెల్లడికానున్నాయని వారు పేర్కొన్నారు. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.

# నా లైఫ్‌లో అదే రోమాంచకం



'ఈ సినిమా నేను చూశాను. చాలా బావుంది. హీరో క్యారెక్టరైజేషన్ ఇన్నోసెంట్‌గా ఉంటుంది. అలాంటి పాత్రలో నటించి మెప్పించడం కష్టం. హీరో, హీరోయిన్, వారి స్నేహితుల పాత్రలు చూస్తుంటే సినిమాలా అనిపించదు. పక్కనుంచి వీళ్లను చూస్తున్నట్టు అనిపిస్తుంది. కథ విన్నప్పుడు ఎంతగా నవ్వానో, చూస్తున్నప్పుడు అంతకంటే ఎక్కువగా నవ్వాను. మా భద్రకాళి పిక్చర్స్ సంస్థ నిర్మించిన చిత్రాలన్నింటికీ సెన్సార్ 'ఏ' సర్టిఫికెట్లే వచ్చాయి. రాబోతున్న 'స్పిరిట్'కి కూడా 'ఏ' సరిఫికెట్టే వస్తుంది. కానీ ఈ సినిమా వల్ల మా సంస్థకు తొలిసారి క్లీన్ యు/ఏ సర్టిఫికెట్ రానున్నది. సినిమా అంతా ఓ ఫ్లోలో కామెడీతో వెళ్తుంది. ఫ్యామిలీస్‌తో వచ్చి ఈ సినిమాను ఎంజాయ్ చేయండి. నా లైఫ్‌లో 'రోమాంచకం' అంటే ప్రభాస్ అన్నతో సినిమా చేయడమే' అని అగ్ర దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా అన్నారు. ఆయన సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ నిర్మించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'రోమాంచకం'. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ జంటగా నటించిన ఈ చిత్రానికి వేణుగోపాల్‌రెడ్డి దర్శకుడు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. సెప్టెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సందీప్‌రెడ్డి వంగా మాట్లాడారు. ఈ సినిమా చూసి ప్రతి ఒక్కరూ ప్రేమలో పడతారని కథానాయిక అనంతిక సనిల్‌కుమార్ అన్నారు. భద్రకాళీ పిక్చర్స్‌లో రానున్న ఫన్ అండ్ క్యూట్ ఎంటర్‌టైనర్ ఇదని హీరో సుమంత్ ప్రభాస్ నమ్మకంగా చెప్పారు. ఇంకా నిర్మాత ప్రణయ్‌రెడ్డి వంగా, డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డీవోపీ పవన్ పప్పుల, సంగీత దర్శకుడు వాసుకి వైభవ్, కాస్ట్యూమ్ డిజైనర్ సంకీర్తన కూడా మాట్లాడారు.

# కర్ణాటక సంగీతం నేపథ్యంలో

ప్రకాష్‌రాజ్, మేక శ్రీకాంత్, మధుబాల, అక్షయ్ లగుసాని, సుష్మితశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన సిరీస్ 'జగమే సంగీతం'. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌ను సుస్మిత కొణిదెల నిర్మించారు. మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఎనిమిది ఎపిసోడ్‌లలో మ్యూజికల్ డ్రామాగా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. కర్ణాటక సంగీత సంప్రదాయాలు, కుటుంబ అనుబంధాలు, సంఘర్షణ నేపథ్యంలో ఈ సిరీస్‌ను తీర్చిదిద్దామని మేకర్స్ తెలిపారు. తాను ఈ సినిమాలో కర్ణాటక సంగీత పండితుడు శాస్త్రి పాత్రలో కనిపిస్తానని, సంగీతం ప్రజలను ఎలా ఏకం చేస్తుందో తెలిపే అంశాన్ని ఈ సిరీస్‌లో అద్భుతంగా చూపించారని ప్రకాష్‌రాజ్ పేర్కొన్నారు. ఆర్టిస్టులంతా ఈ కథకు ప్రాణం పోశారని దర్శకుడు పల్నాటి సూర్యప్రతాప్ తెలిపారు.



Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112